# గ్రామీణ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట



ఎమ్మెల్సీ కడియం శ్రీహరి 16లో..

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 15, జనవరి, 2023 16 పేజీలు

# సంక్రాంతి సందడి

నేడు మకర సంక్రాంతి

ఘనంగా భోగి వేడుకలు

ముంగిళ్లలో రంగవల్లుల కళకళలు

వివరాలు 2 లో..

ముత్యాల ముగ్గులు,రత్నాల గొబ్బెమ్మలు పతంగుల హంగామా, గంగిరెద్దుల కోలాహలం, హరిదాసు కీర్తనలతో సాంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి పండుగ. మూడు రోజుల సంక్రాంతి పర్వదినంలో భాగంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ప్రజలు భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. పట్టణాలతో పాటు పల్లెల్లోని ఆయా ఆలయాల్లో వైభవంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సూర్యుడు భూమధ్య రేఖకు దిగువన ఉన్న దక్షిణాయనం ముగించుకొని మకర రాశిలోకి ప్రవేశిస్తూ ఉత్తరాయణం ప్రారంభించే పుణ్యకాలంలో మకర సంక్రాంతిని జరుపుకోవడం సాంప్రదాయం.





ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి :

# పోటెత్తిన భక్తజనం..



2 లో..


జోరందుకున్న ఐలోని జాతర... శివసత్తుల పూనకాలు...

ఢమరుక నాదాలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం

ఘనంగా భోగి ఉత్సవాలు

మల్లన్నను దర్శించుకున్న ప్రముఖులు

నేడు మకర సంక్రాంతితో వేలాదిగా తరలిరానున్న భక్తులు



ఐనవోలు, జనవరి14, ప్రభాతవార్త:
తెలంగాణలో జానపదుల జాతరగా పేరుగాంచిన ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి జాతర జోరందుకుంది. భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ప్రత్యేక పూజలు జరగగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఆలయం ప్రాంగణమంతా భక్తజనంతో కిక్కిరిసింది.

## పాడి పంటలను పెంపొందించడానికి
# ప్రభుత్వం కృషి

నర్సంపేట, జనవరి 14, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రంలో పాడి పంటలను పవుసంపదను పెంపొందించడానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం శాంతి సేనా

16లో..



## జాడలేని మినీ జాతర
# పనులు!



సమ్మక్క సారలమ్మ పండుగకు ఇంకా 16 రోజులే మిగిలింది

సౌకర్యాలు లేక మిన్నంటిన భక్తుల అవస్థలు

నాలుగు రోజులుగా సాగుతున్న కరెంటు మరమ్మత్తులు

రూ.2.82 కోట్లు విడుదల అయ్యినప్పటికి కదలని అధికారులు

జాతర పరిసరాలలో పెరుగుతున్న భక్తుల రద్దీ

కలెక్టర్ ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న అధికారులు

2 లో..

# సంక్రాంతి సందడి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతి ఇంటా ఉదయాన్నే రేగుపళ్లు, నువ్వులు కలిపిన నీళ్లతో అభ్యంగన స్నానం చేసి ఇష్ట దేవతలను పూజించడం ఆనవాయితీగా లోగిళ్లల్లో శోభాయామానంగా రంగవల్లులు తీర్చిదిద్ది పౌష్యలక్ష్మిని అపూర్వంగా స్వాగతించారు. శాస్త్రీయంగా ఆవుపేడతో కలిపి చల్లి రంగురంగుల ముగ్గులు వేసి వాటిలో ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మలను ఉంచారు. గొబ్బెమ్మల చుట్టూ పూలు, రేగిపళ్లు, నవధాన్యాలను పసుసు, కుంకుమలు వేసి పూజించారు. కొత్త ధాన్యాలతో చేసిన పిండివంటలను ఆరగించడం ఈపండుగ ప్రత్యేకత.

**-బోగి పండుగ విశిష్టత :**

బోగి పండుగ సందర్భంగా సాయంత్రం చిన్న పిల్లలందరికీ బోగిపళ్లు పోయడం సాంప్రదాయం.ఆయా ప్రాంతాల్లో చాటాచోట్ల ఇలాంటి దృష్యాలు కనిపించాయి.సూర్యుడికి ఇష్టమైన రేగుపళ్లను వైద్యపరంగా రేగుపండ్లకు ప్రత్యేక స్థానం ఉంది.నేత్ర,జీర్ణ సంబంధమైన సమస్యలు నివారిస్తాయి.అందుకే బోగినాడు పదేళ్లలోపు పిల్లల తలపై రేగిపళ్లు చిల్లర నాణేలు పాలకాయలు పోస్తారు.ఇలా చేస్తే వారు దీర్ఘాయుష్మంతుడవుతారని నమ్మకం.సంక్రాంతి పర్వదిన వేళ ముంగిట్లో రథ ముగ్గు,రంగవల్లులను తీర్చిదిద్దారు.రథం ముగ్గు ద్వారా సూర్య భగవానున్ని స్వాగతిస్తున్నట్లు మన పూర్వికుల విశ్వాసం.కొత్తవరి అన్నం పొంగలి చేసి ఆరగించడం ఈపర్వం విశిష్టత.కొత్త అల్లుళ్లు సంక్రాంతి పర్వదినం ముత్తయిదువలు సంక్రాంతి నోములు నోముకుంటారు.మరుసటి రోజు ఇరుగు పొరుగు వారికి నమ్మకం నోములు వాయినంగా ఇచ్చిపుచ్చుకుంటారు.పట్టణాల్లో రంగులు సంక్రాంతి నోముల సందడి గరిక,ఆవుపేడ,నవధాన్యాలు,బంతిపూలు సైతం విక్రయిస్తారు. పల్లె, పట్టణవాసులతో సంక్రాంతి భోభను సంతరించుకుంటుంది. వైభవంగా భోగి పండుగ వేడుకలను నిర్వహించుకున్నారు. అలాగే ముగ్గులు మన సంస్కృతి సాంప్రదాయాలను అతీతంగా మకర సంక్రాంతి మనకు ముగ్గుల పండుగ ఇంటి ముందు ముగ్గులు వేసే ఆచారం పూర్వకాలం నుంచే ఉంది.ఉదయాన్నే నిద్రలేచి ముంగిట్లో ముగ్గులు వేయడం తెలుగు రాష్ట్రాల్లో భారతీయ హిందువులందరికీ దినచర్య.ముగ్గులు అష్టలక్ష్మలకు స్వాగతం పలకడానికి ముంగిట్లో అలంకరించిన ముగ్గులే మన సాంప్రదాయం.

# పోటెత్తిన భక్తజనం...

ఐలోని మల్లన్న దండాలో... మమ్మేలు మాస్వామి... సల్లంగా సూడు... కోరిన కోర్కెలు తీరితే కోడెను కడుతాం.. గండాలు తీరితే గండా దీపం పెడుతాం..పంటలు పండితే పట్నాలు వేస్తాం... పిల్ల జెల్లా సల్లంగుంటే శేవలు తీస్తాం..అంటు భక్తకోటి ప్రణమిల్లుతున్నది. ఆలయ పరిసరాలలో శివనామస్మరణతో శివసత్తుల పూనకాలు... డప్పుచప్పుళ్లు... డమరుక నాదాలతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది. శివసత్తుల విన్యాసాలు, నృత్యాలు అలరించాయి. భక్తులు బోనాలు చేసి ఎల్లమ్మ తల్లికి, మల్లికార్జునస్వామికి భక్తిశ్రద్దలతో నైవేద్యం సమర్పించారు. ఒగ్గు పూజారులు పట్నాలు వేసి మల్లన్నను స్తుతించారు. బోనాలపై దీపాలు వెలుగించి భక్తిపార్వశంతో శివతాండవం చేస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. స్వామివారి దర్శనానికి సుమారు రెండు గంటల సమయం పడుతుంది. ఆలయ ఆవరణంలో గుర్రపుబండి ఆందరినీ ఆకుట్టుకుంది.

**మల్లన్నస్వామికి ప్రత్యేక పూజలు...**

మల్లికార్జునస్వామి ఆలయంలో భోగి ఉత్సవ పూజలను అర ్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు అర్చకులు పాతర్లపాటి రవీందర్, శ్రీనివాస్, మధుకర్‌శర్మ, నరేష్‌శర్మ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, మహాన్యాపూర్వక, ఏకాదశ రుద్రాభిషేకము, మహానివేదన నీరాజన మంత్రపుష్పము జరగగా స్వామివారికి, దేవేరులకు పట్టు వస్త్రాలు ధరింపజేసి ఆభరణాలతో అలంకరించారు. స్వామివారి రథంలో ఉత్సవ మూర్తులను ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తుండగా భక్తులు పోటీ పడి లాగారు. కాగాస్వామివారిని పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, నన్నపునేని నరేందర్, అరూరి రమేష్, మేయర్ గుండు సుధారాణి రాజశేఖర్, జడ్పీ చైర్మన్ సుధీర్‌బాబు, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావులు దర్శించుకోగా ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, అర్చకులు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి పూజలు చేయించారు. స్వామివారిని దర్శించుకున్నాక తీర్థప్రసాదాలు అందజేసి శేషవస్త్రాలతో సత్కరించారు. కాగా నేడు మ కర సంక్రాంతి పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. రాత్రి స్వామివారి రథోత్సవం జరుగుతుందని ఆలయ ఈవో తెలిపారు. ప్రభబండ్ల ప్రదక్షిణ ఉంటుందని తెలిపారు. సంక్రాంతి పర్వదినంతో వేలాది మంది భక్తులు తరలిరానున్నారు.

**గత పాలకులు ఆలయాన్ని పట్టించుకోలేదు.... మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల అవుతున్న అప్పటి సీఎంలు ఎవ్వరూ కూడా ఐలోని ఆలయ అభివృద్ధి పట్ల దృష్టి పెట్టాలేదన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కొంత సీడీఎఫ్ నిధులతో రోడ్లు పూర్తి చేశానన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఆలయానికి ఎక్కువ నిధులు వెచ్చించి అభివృద్ధి పర్చడం జరిగిందన్నారు. మల్లన్న దర్శనానికి వస్తున్న భక్తులను ఆశీర్వదించామని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ ఫలాలు మరింత సమర్ధవంతంగా అమలు కావాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.

**పురాతన ఆలయాలకు పెద్దపీట.... ఎమ్మెల్యే అరూరి రమేష్**

రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ పురాతనమైన ఆలయాలకు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. సమైక్య పాలనలో ఆలయాలు అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. సీఎం నేతృత్వంలో మల్లన్న ఆలయాన్ని అభివృద్ధి పర్చడం జరిగిందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సకల సౌకర్యాలుకల్పించడం జరిగిందన్నారు. అందరి సహకారంతో జాతరను విజయవంతం





చేస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంపుల మోహన్, మండల రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ మజ్జిగ జైపాల్, మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, సొసైటీ చైర్మన్లు తక్కలపల్లి చందర్‌రావు, దోపతి జైపాల్‌రెడ్డి, మండల కో-ఆప్షన్‌మెంబర్ గుంషావలీ, సర్పంచ్‌లు జన్ను కుమారస్వామి, కత్తి దేవేందర్, బోయినపల్లి శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీలు కొత్తూరి కల్పన మధుకర్, తాటికాయల రమేష్, ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్, నాయకులు పల్లకొండ సురేష్, దుప్పెల్లి కొమురయ్య, మరుపట్ల నరేష్, సింగారపు రాజు, అరుణ ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## కంటివెలుగు కార్యక్రమ నిర్వహణ ఆహ్వాన పత్రిక ప్రతీ ఇంటికి చేరాలి

**- టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనుదీప్**

**కొత్తగూడెం, జనవరి 14 - ప్రభాతవార్త:**



కంటివెలుగు కార్యక్రమ నిర్వహణ ఆహ్వాన పత్రిక ప్రతీ ఇంటికి చేరాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అధికారులను ఆదేశించారు. కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణపై శనివారం వైద్య, జిల్లా, మున్సిపల్ కమిషనర్లు, మండల, పంచాయతీ కార్యదర్శులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అంధత్వం నివారించడమే కంటి వెలుగు ప్రధాన ఉద్దేశమని అన్నారు. కంటిచూపు మందగిస్తే నివారణ చర్యలు చేపట్టడం వల్ల మందగమనాన్ని నివారించి తిరిగి చూపు కల్పించడానికి అవకాశం ఉందని, తద్వారా కంటి చూపును కోల్పోకుండా ఉంటామని అన్నారు. తెలియనితనం, నిర్లక్ష్యం వల్ల కంటిచూపు పూర్తిగా పోయే అవకాశం ఉన్నట్లు చెప్పారు. సరైన సమయంలో చికిత్సలు చేయకపోవడం వల్ల కంటి చూపు కోల్పోతున్నారని అన్నారు. ఆర్థిక స్థోమత లేని పగలిన కంటి అద్దాలనే వినియోగించడం వల్ల కంటిచూపు కోల్పోతారని, పరీక్ష అనంతరం గుర్తించిన సమస్య ప్రకారం కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తామని అన్నారు.

ఈ నెల 18వ తేదీన మద్యాహ్నం ఒంటి గంటకు జిల్లాలో 48 కేంద్రాల్లో కార్యక్రమం ఏకకాలంలో ప్రారంభమవుతుందని, మండల, కంటివెలుగు ప్రత్యేక అధికారులు కార్యక్రమం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులు వారీగా తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమం పకడ్బందీగా జరగాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ కంటి వెలుగు ద్వారా పరీక్షలు నిర్వహించుకోవడానికి అర్హులేనని చెప్పారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రతీ రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ సెలవురోజులతో పాటు శని, ఆదివారాల్లో కార్యక్రమం జరగదని అన్నారు. జిల్లాలో 18 సంవత్సరాలు పైబడిన వారు 7.90 లక్షల మంది ఉన్నట్లు జాబితా సిద్దం చేసినట్లు చెప్పారు.

ప్రతీ ఒక్కరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. కంటి పరీక్షలు నిర్వహణకు సిబ్బంది, వాహనాలు, కంటి పరీక్ష యంత్రాలు, ట్యాబ్స్, కంటి అద్దాలు అన్ని సర్వం సిద్దంగా ఉన్నట్లు చెప్పారు. కంటి వెలుగుకు వచ్చే వారు తప్పనిసరిగా ఆధార్‌కార్డు వెంట తెచ్చుకోవాలని చెప్పారు. కంటివెలుగు కార్యక్రమం మంచిగా జరిగే విధంగా ఏర్పాట్లుండాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి శిరీష, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు, తదితరులున్నారు.

# నూతన క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ**

**ఖమ్మం, జనవరి 14, ప్రభాతవార్త ః**

ఖమ్మం గెరిల్లా పార్క్‌లో ఆర్థికశఖ, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఖమ్మం ఎంపీ రవిచంద్రతో కలిసి ఆర్థిక శాఖకు చెందిన డివిజనల్ అకౌంటన్స అదికారుల సంఘ రాష్ట్ర స్దాయి డరీ, నూతన క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. ప్రతీ యోటా హైదరాబాద్‌లో జరిగే ఈ ఆవిష్కరణ కార్యక్రమం మంత్రి ఆదేశాల మేరకు ఖమ్మంలో నిర్వహించారు.

కొన్నెళ్ళుగా పెండింగ్‌లో ఉన్న రివైజ్డ్ సర్వీస్ రూల్స్, ఇతర 22పెండింగ్ అంశాలపై ఐఏఎస్ అదికారి ఆధ్వర్యంలో ఆఫీసర్స్ కమిటీ వేసి సంఘం డిమాండ్ చేస్తున్న సమస్యలను పరిష్కరిస్తానని మంత్రి హరీష్‌రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ అదికారులైన డీఏవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం ఆర్థిక శాఖ వర్క్బస, అకౌంట్స్ ఫోరం కన్వీనర్ మహమ్మద్ మోహియుద్దీన్, కార్యదర్శి రాధారమణారెడ్డి, ట్రెజరర్ హాషం, కార్యవర్గం ఖాజా, , వెల్పుల శ్రీనివాస్, అనిల్, రాంబాబు, నవీన్, రవీందర్, శంకర్, హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లా అద్యక్ష కార్యదరుశ్రలు ఎంవీ రమణ, రవికుమార్, రాంబబు, నాగయ్య, పుష్పరాజ్, రామకృష్ణ, పుల్లారావు, మహిళా ప్రతినిధులు, కాంతకుమారి, మౌనిక, యశోద తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతు అనుమానాస్పద మృతి



### వ్యవసాయబావిలో బయట పడిన మృతదేహం

గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త

మండలంలోని చిర్రకుంటతండా గ్రామానికి చెందిన లావుడ్యా బాలు (36) అనే గిరిజన రైతు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. చిర్రకుంటతండాకు చెందిన బాలు గూడూరుకు సమీపంలోని మర్రిమిట్ట శివారు తోటదస్రుతండ ాలో ఇద్దరు రైతులకు చెందిన వ్యవసాయభూమిని కౌలుకు తీసుకొని మిర్చి, మక్కజొన్న పంట సాగు చేస్తున్నాడు. కాగా ఈనెల 13న ఉదయం బా ్యంకుకు వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుండి బయటకు వచ్చిన బాలు రాత్రి 9 గంటల వరకు కూడా ఇంటికి రాకపోవడంతో అతని భార్య జ్యోతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు తొటదస్రుతండా ప్రాంతంలో గాలించగా అతను సాగు చేస్తున్న చేను వద్ద అతని ప్యాంటు, మొబైల్, చెప్పులు అనుమానాస్పదంగా కనిపించాయని, పక్కనే ఉన్న వ్యవసాయబావిలో చూడగా బాలు మృతదేహం కనిపించిందని ఎస్ఐ దిలీప్ తెలిపారు. తన భర్త మృతిపై తమకు పలు అనుమానాలున్నాయని మృతుడి భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు. మృతదేహాన్ని బావిలో నుండి తీయించి శనివారం పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని ఎస్ఐ దిలీప్ తెలిపారు.

**పోటెత్తిన భక్తజనం...**

# జోరందుకున్న ఐలోని జాతర

**•శివసత్తుల పూనకాలు •డమరుక నాదాలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం**
**•ఘనంగా భోగి ఉత్సవాలు •మల్లన్నను దర్శించుకున్న ప్రముఖులు**
**•నేడు మకర సంక్రాంతితో వేలాదిగా తరలిరానున్న భక్తులు**

ఐనవోలు, జనవరి14, ప్రభాతవార్త

తెలంగాణలో జానపదుల జాతరగా పేరుగాంచిన ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి జాతర జోరందుకుంది. భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ప్రత్యేక పూజలుజరగగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఆలయం ప్రాంగణమంతా భక్తజనంతో కిక్కిరిసింది. ఐలోని మల్లన్న దండాలో...మమ్మేలు మాస్వామి...సల్లంగా సూడు...కోరిన కోర్కెలు తీరితే కోడెను కడుతా ం..గండాలు తీరితే గండా దీపం పెడుతాం..పంటలు పండితే పట్నాలు వేస్తాం...పిల్ల జెల్లా సల్లంగుంటే శేవలు తీస్తాం..అంటు భక్తకోటి ప్రణమిల్లుతున్నది. ఆలయ పరిసరాలలో శివనామస్మరణతో శివసత్తుల పూనకాలు...దప్పుచప్పుళ్లు..డమరుక నాదాలతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది. శివసత్తుల విన్యాసాలు, నృత్యాలు అలరించాయి. భక్తులు బోనాలు చేసి ఎల్లమ్మ తల్లికి, మల్లికార్జునస్వామికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు. ఒగ్గు పూజారులు పట్నాలు వేసి మల్లన్నను స్తుతించారు. బోనాలపై దీపాలు వెలుగించి భక్తిపార్వశంతో శివతాండవం చేస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. స్వామివారి దర్శనానికి సుమారు రెండు గంటల సమయం పడుతుంది. ఆలయ ఆవరణంలో గుర్రపుబండి ఆందరినీ ఆకుట్టుకుంది.

మల్లన్నస్వామికి ప్రత్యేక పూజలు...

మల్లికార్జునస్వామి ఆలయంలో భోగి ఉత్సవ పూజలను అర ్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు అర్చకులు పాతర్లపాటి రవీందర్, శ్రీనివాస్, మధుకర్‌శర్మ, నరేష్‌శర్మఆధ్వర్య ం ల ో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, మహాన్యాపూర్వక, ఏకాదశ రుద్రాభిషేకము, మహానివేదన నీరాజన మంత్రపుష్పము జరగగా స్వామివారికి, దేవేరులకు పట్టు వస్త్రాలు ధరింపజేసి ఆభరణాలతో అలంకరించారు. స్వామివారి రథంలో ఉత్సవ మూర్తులను ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తుండగా భక్తులు పోటీ పడి లాగారు. కాగాస్వామివారిని పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, నన్నపునేని నరేందర్, అరూరి రమేష్, మేయర్ గుండు సుధారాణి రాజశేఖర్, జడ్పీ చైర్మన్ సుధీర్‌బాబు, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావులు దర్శించుకోగా ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, అర్చకులు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి పూజలు చేయించారు. స్వామివారిని దర్శించుకున్నాక తీర్థప్రసాదాలు అందజేసి శేషవస్త్రాలతో సత్కరించారు. కాగా నేడు మ కర సంక్రాంతి పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. రాత్రి స్వామివారి రథోత్సవం జరుగుతుందని ఆలయ ఈవో తెలిపారు. ప్రభబండ్ల ప్రదక్షిణ ఉంటుందని తెలిపారు. సంక్రాంతి పర్వదినంతో వేలాది మంది భక్తులు తరలిరానున్నారు. గత పాలకులు ఆలయాన్ని పట్టించుకోలేదు....మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుస్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల అవుతున్న అప్పటి సీఎంలు ఎవ్వరూ కూడా ఐలోని ఆలయ అభివృద్ధి పట్ల దృష్టి పెట్టాలేదన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కొంతసీడీఎఫ్ నిధులతో రోడ్లు పూర్తి చేశానన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఆలయానికి ఎక్కువ నిధులు వెచ్చించి అభివృద్ధి పర్చడం జరిగిందన్నారు. మల్లన్న దర్శనానికి వస్తున్న భక్తులను ఆశీర్వదించామని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ ఫలాలు మరింత సమర్ధవంతంగా అమలు కావాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. పురాతన ఆలయాలకు పెద్దపీట....ఎమ్మెల్యే అరూరి రమేష్‌రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ పురాతనమైన ఆలయాలకు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. సమైక్య పాలనలో ఆలయాలు అభివృద్ధికినోచుకోలేదని విమర్శించారు. సీఎం నేతృత్వంలో మల్లన్న ఆలయాన్ని అభివృద్ధి పర్చడం జరిగిందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సకల సౌకర్యాలుకల్పించడం జరిగిందన్నారు. అందరి సహకారంతో జాతరను విజయవంతం చేస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంపుల మోహన్, మండల రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ మజ్జిగ జైపాల్, మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, సొసైటీ చైర్మన్లు తక్కలపల్లి చందర్‌రావు, దోపతి జైపాల్‌రెడ్డి, మండల కో-ఆప్షన్‌మెంబర్ గుంషావలీ, సర్పంచ్‌లు జన్ను కుమారస్వామి, కత్తి దేవేందర్, బోయినపల్లి శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీలు కొత్తూరి కల్పన మధుకర్, తాటికాయల రమేష్, ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్, నాయకులు పల్లకొండ సురేష్, దుప్పెల్లి కొమురయ్య, మరుపట్ల నరేష్, సింగారపు రాజు, అరుణ ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో మకర జ్యోతి సందర్శనం

నర్సంపేట, జనవరి 14, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ దర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొండ మాధవశంకర్ గుప్తా నిర్వాహణలో మకర సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని అయ్యప్పస్వామి జ్యోతి దర్శనం కార్యనిర్వహణలో స్వామివారి ఆభరణాలను పూజలు నిర్వహించగా నగరంలో ర్యాలీగా ఆలయాన్ని సందర్శించుకొని జ్యోతి దర్శనం జరిగింది. ఇట్టి పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా, మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్యగుప్తా, మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్యగుప్తా, చింతల కమలాకర్‌రెడ్డి, అపరాధ కుమారస్వామి, సైఫా సురేష్, ఆలయ సేవకులు కమిటీ బృందం గురుస్వాములు, ఆలయ అర్చకులు గుమస్తా, దేశి రాము, భక్తులు, మహిళలు అయ్యప్ప మాలాదార స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### బాధిత కుటుంబాలను పరామర్శించిన రేవూరి



నెక్కొండ, జనవరి 14, ప్రభాతవార్త

44వ డివిజన్ కార్పొరేటర్ జలగం అనిత రంజిత్ నానమ్మ జలగం సుగుణమ్మ పరమపాదించగా నెక్కొండ మండలం రెడ్లవాడలోని వారి స్వగృహములో పది రోజుల కార్యక్రమంలో పాల్గొని సుగుణమ్మ గారి చిత్రపటానికి పూలమాలతో నివాళ్లర్పించి వారి కుమారుడు జలగం రంజిత్ తండ్రైన చలపతిరావును పరామర్శించి వారు కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. అనంతరం బొల్లికుంట గ్రామానికి చెందిన బాజాపా సీనియర్ నాయకులు బక్షానాయక్, కుమారుడికి ప్రమాధవశాత్తు కాలు విరగగా వారి కుటుంబాన్ని పరామర్శించి నెక్కొండ పట్టణంలో కొన్ని రోజుల క్రితం మృతిచెందిన బండి దూడయ్యల కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సంతోష్‌నాయక్, బిజెపి సీనియర్ నాయకులు అంబాల రాంగోపాల్‌గౌడ్, కాసుల రత్తయ్య, మాజీ సర్పంచ్ పులి ప్రసాద్, మాజీ ఎంపిపి చల్ల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితులకు ఆర్థిక చేయూత

**-మానవత్వం**

**చాటుకున్న పద్మశాలి సంఘం**



చర్ల, ప్రభాతవార్త :

నిరుపేదలకు, విద్యార్థులకు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మేమున్నామని ముందుకు వచ్చి ఆర్థిక చేయూతనందిస్తూ పలువురు మన్ననలు పొందుతున్నారు. చర్ల మండలంలోని పద్మశాలి సంఘం. శనివారం విజయకాలనీ గ్రామానికి చెందిన క్యాన్సర్ బాధితురాలు తోటమళ్ళ ప్రభావతికి రూ.50వేలు అందజేసి తమ పెద్ద మనస్సును చాటుకున్నారు. అదేవిధంగా గత వారం క్రితం తాటిగుంపుకు చెందిన గంధం సత్తిరాజు, ఆదిలక్ష్మి దంపతులకు చెందిన వరికుప్ప దగ్ధమైంది. పంట చేతికి వచ్చిన సమయంలో ప్రమాదవశాత్తు ఇలా జరగడం కుటుంబసభ్యులు తీవ్ర మనోవేదను గురయ్యారు. వారికి పద్మశాలి సేవా సంఘం తరుపున రూ.6వేల విలువ గల బియ్యం, కిరాణా, కూరగాయలు, మరియు కొంత నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో శేశెట్టి సాంబశివరావు, దొడ్డి తాతారావు, ఈర్నీ క్రిష్ణమోహన్, చింతనాగబాబు, నీలి ప్రకాష్, చింతా రామ్మోహన్, లింగమూర్తి, దొడ్డి రమణారావు, చిట్టిబోతుల వేణు, పాసిగంటి సంతోష్, దొడ్డి హరినాధవర్మ, ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో ఘనంగా గోదాశ్రీకృష్ణ కళ్యాణం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయ ఆవరణలో ధనుర్మాస మహోత్సవాలలో భాగంగా గోదా శ్రీకృష్ణ కళ్యాణ మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస మహోత్సవం చివరి రోజున స్వామి వారిని విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, యోత్రధారాణ, కంకణ ధారణ, యజ్ఞోపవేతధారణ, గోదా శ్రీకృష్ణ ప్రవరణలు, మంగళాష్టకాలు, మహాసంకల్పం, జిలకర్ర బెల్లం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, మంత్రపుష్పం, తదితర కార్యక్రమాలను శాస్త్రయుక్తంగా వేదపండితులు నిర్వహించారు. గోదాశ్రీకృష్ణకళ్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శేషం కిరణ్‌కుమార్ ఆచార్యులు, భార్గవాచార్యులు, ఆలయ సూపరింటెండెంట్ కిషోర్, ఇంచార్జ్ ప్రసాద్, పర్ణశాల గ్రామస్తులు కంటెం రాము దంపతులు, ఆలయ సిబ్బంది గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# పరకాల వార్త

## బీఆర్ఎస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### -మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి14:*




ఈ నెల 18న ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన భారీ బహిరంగ సభకు సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నుంచి కార్మిక వర్గం పెద్ద ఎత్తున్న తరలి వచ్చి విజయవంతం చేయాలని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ జయశంకర్ సార్ భవన్ టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దేశ రక్షణ కోసం ఈ నెల 18న ఖమ్మం నందు బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభకు సింగరేణి కార్మిక వర్గం తరలి రావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బ్రాంచి నాయకులు కాపా శివాజీ, బానోతు కృష్ణ, వర్మ, సీహెచ్‌వీ రెడ్డి, అశోక్, బుర్రా వెంకటేశ్వర్లు, అన్ని గనులు, డిపార్టుమెంట్ల ఫిట్ సెక్రటరీలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా గోదాదేవి కళ్యాణం

*అశ్వాపురం,జనవరి 14,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని నెల్లిపాక బంజరలోవున్న శ్రీదేవి-భూదేవి సమేత శ్రీ అభినవ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శనివారం గోదాదేవి కళ్యాణం ఆరుగురు జంటలచే ఆలయ పూజారి పరాం కుశం కృష్ణమాచార్యులు ఘనంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో తిలకించి తీర్ధ-ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ నిర్వహణ కమిటి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## రేపు కొత్త కలెక్టరేట్‌లో ప్రజావాణి

*కొత్తగూడెం, జనవరి 14 - ప్రభాతవార్త:*

ఈ నెల 16వ తేదీన సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నూతన కలెక్టరేట్ ఐడీవోసీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు డీఆర్‌వో అశోక్ చక్రవర్తి అన్నారు. అన్ని శాఖల జిల్లా అధికారులు కార్యాలయాలు ఐడీవోసీలో ఒకే ప్రాంగణంలో ఉన్నందున పాలనా యంత్రాంగం నూతన కలెక్టరేట్‌లో అధికారులు అందుబాటులో ఉంటారని చెప్పారు. పాత జిల్లా అధికారుల కార్యాలయాలు ఐడీవోసీకి మారినందున పాత కార్యాలయాల్లో అందుబాటులో ఉండరని, ప్రజలు గమనించారని అన్నారు. ప్రజలు వారి ఫిర్యాదుకు సంబంధించిన అంశంపై లిఖిత పూర్వకంగా అందజేయాలని అన్నారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన సూచించారు.

# సంక్రాంతి పండుగకు గ్రామాలు కలకల

*పరకాల- ప్రభాతవార్త*



బతుకు దెరువు కోసం పట్టణం బాట పట్టిన జనాలు పండుగ కోసం పల్లెబాట పట్టడంతో గ్రామాలు జనంతో కళకళలాడుతున్నాయి. మూడు రోజులు నిర్వహించే అతి పెద్ద పండుగను ఆనందోత్సవాల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకునేందుకు పట్టణంలో నివాసం ఉంటున్న వారు పల్లెవాట పట్టారు. దీంతో గ్రామాల్లో పండుగ వాతావరణం కొట్టుకొచ్చినట్లు కనిపిస్తుంది. ఉపాధి, చిరు ఉద్యోగాలు, పిల్లల చదువుల కోసం పట్నాలు వెళ్లిన పల్లె జనం అక్కడి వాతావరణ కాలుష్యంతో ఒత్తిడి జీవితం గడుపుతున్నారు. వారు పండుగను సంబురంగా జరుపుకునేందుకు ఎన్ని వ్యయ ప్రయాసాలకు ఓర్చి అయినా ఊరటనిస్తుందనే భావనతో పల్లెలకు చేరుకుంటారు. దీంతో గ్రామాలకు వచ్చే బస్సులు, ప్రైవేటు వాహనాలు బస్టాండు జనంతో కిక్కిరిసి పోయాయి. ఆంధ్రా ప్రాంతంలో ఘనంగా సంక్రాంతి పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న తాము ఏమి తక్కువ కాదన్న రీతిలో తెలంగాణ ప్రజలు గ్రామ బాట పట్టడంతో గ్రామీణ రోడ్డు, రాత్రి పగలు అనే తేడా లేకుండా ద్విచక్ర వాహనాలు, కార్లతో రద్ధీగా మారాయి. సంక్రాంతి సంబురాలు ఘనంగా జరుపుకునేందుకు ప్రజలు పోటీ పడుతుండటంతో పండుగ ప్రత్యేకమైన రంగులను, పతంగులను కొనుగోలు చేసేందుకు జనం పోటీ పడుతుండటంతో ఆయా దుకాణాలు కళకళలాడాయి. పండుగ రోజు విందు చేసుకునేందుకు మందు, మాంసం కొనేందుకు సైతం జనం పరుగులు తీస్తున్నారు. గ్రామాలకు చేరుకున్న కొందరు నెలల కొద్దిగా గ్రామాల్లో తమ ఇళ్లను వేసిన తాళాలు తీసి దమ్ము దులిపి శుభ్రం చేసుకొని ఇంటి ఆవరణంలో సంక్రాంతి ముగ్గులు వేయడంతో పాటు పాడి పడిన ఇండ్లు సైతం కళకళలాడుతున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామాల్లో గంగిరెద్దుల విన్యాసాలు, భోగి మంటలు కనిపించడం లేదు. మూడు రోజుల పాటు అంబరాన్నంటే రీతిలో సంక్రాంతి పండుగను జరుపుకునేందుకు గ్రామీణ ప్రాంత ప్రజలు స్వరం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురవడం, ఆశించిన మేరకు పంటలు చేతికి రావడంతో కొత్త శోభను తెచ్చిన పండుగను ఘనంగా నిర్వహించు కునేందుకు గ్రామీణ ప్రజలు సిద్ధమయ్యారు.

# ఘనంగా భోగి సంబరాలు

*పరకాల, జనవరి 14, ప్రభాతవార్త*

అంగరంగ వైభవంగా సాగే సంక్రాంతి సంబురాలు శనివారం నుండి ప్రారంభమయ్యాయి. పరకాల డివిజన్ పరిధిలోని ఆయా గ్రామాలలో సంక్రాంతి సంబురాల్లో భాగంగా మొదటి రోజు భోగి పండుగను గనంగా నిర్వహించుకున్నారు. ఆయా గ్రామిల్లోని ప్రధాన వీధుల వద్ద చిన్న పెద్ద అనే తేడా లేకుండా తెల్లవారక ముందే లేచి భోగి



మంటలు వేశారు. పనికిరాని చెడు పాత ఆలోచన వదిలించుకొని కాలంతో పాటు వచ్చే మార్పులను ఆహ్వానించేందుకు మనసును సిద్ధంగా చేయడమే భోగి మంట వెనుక ఉన్న పరామర్ధమని పెద్దలు అంటున్నారు. అనంతరం సాంప్రదాయపరంగా తలికి ఒంటికి నువ్వుల నూనె పట్టించి స్నానం చేసి దేవుడి దర్శనం చేసుకున్నారు. పండుగ నాటికి రైతులకు అన్ని ధాన్య రాశులు ఇంటికి రావడంతో కొత్త బియ్యంతో పులగం చేసి దేవుడికి దైవేధ్యంగా




పెట్టి ఇంటిల్లిపాది తిన్నారు. సాయంత్రం పలువురి ఇండ్లలో బొమ్మల కొలువులు ఏర్పాటు చేసి తమ పిల్లలకు భోగి పండ్లు పోయడం కనిపించింది.

**దూడూ బసవన్నకు.. ఆదరణ కరువు...**

అయ్యగారికి దండం పెట్టు.. అమ్మగారికి దండం పెట్టు అంటూ సంక్రాంతి సమయంలో ఆటపాటలతో గంగిరెద్దులను ఆడించేవారు ప్రస్తుతం అంతగా కానరావడంతో లేదు. వారికి ఆదరణ లేకపోవడంతో ఈ వృత్తిని వదిలేని చాలా మంది వేరే పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కొంత మంది మాత్రమే వంశ పారంపర్యంగా వస్తున్న వృత్తిని వదలలేక కొనసాగుతున్నారు. ఆనాటి సాంప్రదాయాలు నేడు అరుదుగా దర్శనమిస్తున్నాయనే చొప్పొచ్చు. సంక్రాంతి వచ్చిందంటే చాలు దూడూ బసవన్నలు గ్రామాల్లో తిరుగుతూ సందడి చేయడం పరిపాటి. కొన్ని చోట్ల వీరు ప్రత్యేక ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేస్తుంటారు. గ్రామం నడిబొడ్డున కూడా ఏర్పాటు చేస్తుంటారు. గ్రామం నడిబొడ్డున ఆటలు ఆడించి ప్రజలను ఆనందింప చేసేవారు. పరకాల డివిజన్లఓ సుమారు వంద మంది వరకు గంగిరెద్దులు ఆడించేవారు. నివాసం ఉంటున్నారు. మీరు ఎద్దులకు శిక్షణ ఇచ్చి సంక్రాంతి సమయంలో ప్రత్యేక ప్రదర్శనలు ఇస్తున్నారు. సన్నాయి. బూర, డోలు, గంట తలపార, పాత కోటుపంచ కట్టుతో వీరి వేషదారణ ఉంటుంది. అలాగే గంగిరెద్లను కూడా వివిధ రంగుల వస్త్రాలతో ఆలకరించి ఊరూరా తిరుగుతుంటారు. ప్రస్తుతం గంగిరెద్దులను ఆడించేవారు. ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారు. సంక్రాంతి సీజన్‌లో మాత్రమే ఇక్కడకు వచ్చి గ్రామాల్లో తిరుగుతూ గంగిరెద్దులను ఆడిస్తున్నారు.

**ఎక్కడ హరిదాసులు....**

గ్రామంలో హరిలో రంగ హరి అంటూ పాడే హరిదాసులు సందడి నేడు తగ్గింది. అక్షయపాత్రలో గ్రామాల్లో తిరుగుతూ అందరిని పలకరిస్తూ ఉండేవారు. నేడు అంతగా కానరావడం లేదు. దానికి కారణం. ఈ వృత్తికి ఆరదన తగ్గడమే. దీంతో వారు వారే పనులు చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నారు.



# హిందువుల పండుగకు బియ్యం ఇవ్వని కేసీఆర్

### కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య

*పరకాల, జనవరి 14, ప్రభాతవార్త*

హిందువులు జరుపుకునే పండుగను సంక్రాంతికి బియ్యం, నిత్యవసర సరుకుల పంపిణి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం వారికి కావాలనే ముఖ్యమంత్రి కేసిఆర్ బియ్యం నిత్యవసర సరుకులను పంపిణి చేయడం లేదని మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ హిందువేనా అని ప్రశ్నించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా హిందువులు నిత్యవసర వస్తువుల కోసం ఎదురు చూస్తుంటే కేసిఆర్ కావాలనే ఇవ్వడం లేదన్నారు. ఆయన హిందువుకాదా అని ప్రశ్నించారు. ఇతర మతాల వారు జరుపుకునే పండుగలు రంజాన్, క్రిస్మస్ సందర్భంగా వస్తువులు, బట్టలు ఉచితంగా ఇచ్చి కేసిఆర్ హిందువుల ముఖ్యమైన



పండుగకు ఎందుకివ్వడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడి బియ్యం ఉచితంగా సరఫరా చేసినా ఎందుకు కేసిఆర్ కావాలనే ఇవ్వడం లేదన్నారు. కేసిఆర్‌కు హిందువుల డీఎన్ఏ లేదని ఘాటుగా వాఖ్యానించారు. కేసిఆర్ వెంటనే బియ్యం నిత్యవసర సరుకులు పంపిణి చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా హిందువులు మేల్కోవాలని విజ్ఞప్తి చేశారు.

# దృష్టిలోప రహిత సమాజాన్ని నిర్మించాలి

**ఈ నెల 18 నుండి ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు**
**- చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**




ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ

అందత్వ, దృష్టి లోప సమాజాన్ని నిర్మించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శనివారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లను సమీక్షించారు. నియోజకవర్గ పరిధిలోని ఏడు పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో 16 బృందాలను ఏర్పాటు చేసి 52 ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన క్యాంపులలో నిపుణుల బృందం పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితముగా కంటి అద్దాలు, మందులు, సలహాలు, అవగాహన కలిగించడం జరుగుతుందని ఆపరేషన్ లేదా ఇంకా మంచి వైద్యము చికిత్స అవసరమైన వారిని గుర్తించి జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు. విద్యుత్, మంచినీటి సౌకర్యాలను మున్సిపల్ ఆరోగ్య, రెవిన్యూ సిబ్బంది కల్పించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని స్థానిక కార్పొరేటర్లకు చొరవ తీసుకొని దగ్గరుండి సమన్వయం చేయాలన్నారు. వాటంటీర్లను సమకూర్చిర్చాల్సిన అవసరం ఉందన్నారు. అంతకు ముందు హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, డా.బి సాంబశివరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు చేసిన ఏర్పాట్లను టీముల వివరాలు, తీసుకున్న చర్యలను వివరించారు. జిల్లా కలెక్టర్ సూచనలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు, వరంగల్ పశ్చిమ పరిధిలోని కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, ఎం.రాజు, రంజిత్‌రావు, ఈ.మానస, చెన్నం మధు, ఆర్ శ్రీనివాస్, నర్సింగ రావు, లోహిత, రావుల కొమ్మాలు లక్ష్మికుమార్, అడీషనల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధన్మోహన్, డిపూటి డీఎంఅండ్ హెచ్‌వో డా.యాకుబ్‌పాషా, క్వాలిటీ కంట్రోల్ అధికారి డా.చుక్కయ్యా, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్లు జ్ఞానేశ్వర్, డా.రాజేష్, డిప్యూటి కమీషనర్ రవీందర్‌యాదవ్, జిల్లా మాస్‌మీడియా అధికారి అశోక్‌రెడ్డి, వైద్యాధికారులు, డీపివో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 16న ధర్నాను విజయవంతం చేయండి



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఈ నెల 16న అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ సెంటర్‌లో జరిగే ధర్నా కార్యక్రమంను విజయవంతం చేయాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సంఘి ఎలేందర్ పిలుపునిచ్చారు. ఈ నెల 3వ తేదిన చెరుకుపల్లి శ్రావ్య తన అత్తవారింటి, బందువుల వేదింపులు భరించలేక అత్యాహత్య ప్రయత్నం చేయగా నిందితులపై ఇప్పటి వరకు కేసు పెట్టకుండా ఉండటాన్ని నిరసిస్తూ ఈ నెల 16వ తేది రోజున అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హన్మకొండ అంబేద్కర్ విగ్రహా సెంటర్లో జరిగే కార్యక్రమంను విజయవంతం చేయాలని జాతీయ మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షులు మన్నెబాబురావ్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రాజేందర్, డీహెచ్‌పియస్ జిల్లా అధ్యక్షులు సంఘి ఎలేందర్ పిలుపునిచ్చారు.

# గాండ్ల కులస్తుల నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన చీఫ్‌విప్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

హన్మకొండ జిల్లాల గాండ్ల కులస్తుల 2023 సంవత్సర నూతన క్యాలెండర్‌ను జనవరి 14న స్థానిక వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో గౌరవ శాసన సభ్యులు వినయ్‌భాస్కర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కులబంధవులు స్థానిక ఎసిపి చదువే సురేంద్ర, డా.గుజ్జేటి సురేంద్ర, ఏఈ పిల్లల మర్రి సతీష్, జిల్లా అద్యక్షుడు కొసరి సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పిల్లల మర్రి రాము, కోశాదికారి పోచు వెంకటేశ్వర్లు, ఈసీ మెంబర్లు సర్వం శ్రీనివాస్, మిషన్‌భగీరథ సూపరిండెంట్ పిల్లల మర్రి శివ, పోతునూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# గుజ్జుల రాజ్‌కుమార్‌కు సన్మానం



దుగ్గొండి, జనవరి 14, ప్రభాతవార్త

మండల కేంద్రం ప్రశాంతి మహిళా సమాఖ్యలో గుజ్జుల రాజ్‌కుమార్ వెలుగు ఏపిఎంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని సేవలు అందిస్తున్నారన్నారు. భారత ప్రభుత్వం 2001వ సంవత్సరంలో జాతీయ యువజన అవార్డును అందుకొని ప్రపంచ దేశ సదస్సులో పాల్గొని ఎన్నో అంతర్జాతీయ అవార్డులు అందుకున్నారన్నారు. హైదరాబాద్‌లో శిల్పారామంలో నిర్వహిస్తున్న రాష్ట్ర యువజన ఉత్సవ ముగింపు సమావేశంలో రాష్ట్ర యువజన డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు గుజ్జుల రాజ్‌కుమార్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను సత్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నా సేవలను సామాజిక సేవలను గుర్తించి సన్మానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.




## భోగి పండుగ వేడుకల్లో పాల్గొన్న చీఫ్‌విప్



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

మల్లికాంబ మనోవికాస కేంద్రంలో జరిగిన భోగి వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పండుగను ఇలా ఆశ్రమాలలో నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. మనోవికాస కేంద్రంలోని వారందరికి ఎల్లవేళలా తాను అండగా ఉంటానని సమాజంలోని పలు ఇట్లాంటి వారి సామాజిక బాధ్యతను పంచుకోవాలని కోరారు. అనంతరం వారికి మాజీ కార్పొరేటర్ మిర్యాలకర్ దేవేందర్ ఆధ్వర్యంలో నూతన దుస్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో 30వ డివిజన్ అధ్యక్షులు పొడిశెట్టి అనిల్, కార్పొరేటర్ రావుల కోమలకిషన్, మాజీ డిప్యూటి మేయర్ ఖాజా



సిరాజుద్దీన్, ఆపార్ట్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కేశవరెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**- పాల్గొన్న చీఫ్‌విప్ దంపతులు**



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

బాలసముద్రం ఏకశీలా పార్క్ ఆవరణంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ధనుర్మాసోత్సావాన్ని పురస్కరించుకొని గోదాదేవి కళ్యాణాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ రేవతి దంపతులు పాల్గొన్నారు. వేద పండితుల వేత మంత్రోచ్చరణల నడుమ శాస్త్రోక్తంగా సాగిన కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరగగా చీఫన విప్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన అర్చకులు వారికి ఆశీర్వచనం అందించి దీవించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## అనారోగ్యుల పాలిట వరం సీఎం రిలీఫ్‌ఫండ్

నర్సంపేట, జనవరి 14, ప్రభాతవార్త



వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని ఎంతో మంది నిరుపేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ వరంలా మారిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిరవతో 12లక్షల 90వేల విలువైన ఎల్‌ఓసీ(లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను అబ్ధిదారులకు అందజేశారు. నర్సంపేట మున్సిపాలిటికి చెందిన కే శిరీష, రూ.రెండు లక్షల యాభైవేలు, దుగ్గొండి మండలం నారాయణతండాకు చెందిన మాలోతు వరుణ్కుమార్‌కు రెండులక్షల యాభైవేలు, దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామానికి చెందిన పింగిలి సరోజన ఒక లక్ష, నెక్కొండ మండలం రక్మీతండాకు చెందిన భూక్య సునీత, రెండులక్షల యాభైవేలు, నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఎండి రజియా రెండులక్షల యాభైవేలు, నల్లబెల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన జీ.నరసింహరావు, ఒకలక్ష తొంభైవేల రూపాయలను అందించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు ఆర్ఎస్ఎస్ డైరెక్టర్లు, సర్పంచ్‌లు, పిఎసిఎస్ చైర్మన్లు, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వైభంగా గోదాదేవి కళ్యాణ వేడుకలు

చెన్నారావుపేట, జనవరి 14, ప్రభాతవార్త



మండలంలోని లింగగిరి గ్రామంలో శనివారం గోదాదేవి కళ్యాణ వేడుకలు వైభవంగా జరిగాయి. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని లింగగిరి గ్రామంలో గల శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి జాతర వేడుకల్లో భాగంగా భోగి పండుగ రోజున కళ్యాణ వేడుకలు నిర్వహించారు. ఆలయంలో స్వామివారి దంపతులకు గ్రామ సర్పంచ్ ఆలయ పూజారి సముద్రాల రమణాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దంపతులు మాదారపు భాస్కర్ గంగా, ఎంపిటిసి దంపతులు పరకాల లక్ష్మి రాజాలు అలాగే ఉపసర్పంచ్ బూరుగు రాజశేఖర్ తల్లిదండ్రులైన బూరుగు సూరయ్య దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. పూజారుల ఆధ్వర్యంలో సాంప్రదాయ వేడుకలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ వేడుకలను తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు. జాతర సంక్రాంతి పర్వదినాన ఆదివారం కన్నుల పండుగగా జరుగనుంది. ఇందుకోసం ఆలయ కమిటి గ్రామ పంచాయతీ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ కళ్యాణ వేడుకల్లో వార్డు సభ్యులు బంద యాకాంబ్రం, చీకటి చిన్న రాజు, తాడెం ప్రభాకర్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

చెన్నారావుపేట, జనవరి 14, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలైన సంఘటన మండలంలో నెలకొంది. నర్సంపేట నెక్కొండ రహదారి దీక్షకుంట్ల క్రాస్ వద్ద నెక్కొండ నుండి నర్సంపేటకు వెళుతున్న వాహనం దీక్ష కుంట్ల నుంచి నెక్కొండకు వస్తున్న మరో వాహనాన్ని ఢీకొట్టిందన్నారన్నారు. ఈ ప్రమాదంలో దుగ్గొండి మండలం చాపల బండ గ్రామానికి చెందిన పరిపాటి దేవేందర్‌రెడ్డి, నాగపూరి సాంబయ్యలు గాయపడ్డారన్నారు. వెంటనే వీరిని చికిత్స నిమిత్తం నర్సంపేట ఆసుపత్రికి తరలించారన్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందన్నారు.

# ధర్మతండాలో క్రికెట్ పోటీలు ప్రారంభం

చెన్నారావుపేట, జనవరి 14, ప్రభాతవార్త



మండలంలోని ధర్మతండా గ్రామంలో క్రికెట్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ధర్మయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో క్రీడాకారులు యువకులు, పార్టీ కార్యకర్తలు నాయకులు మాజీ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ గిరిజన తండాల్లో ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీలు యువతలో స్ఫూర్తిని నింపి ఐక్యమత్యాన్ని చాటుకుంటాయన్నారు. ప్రతి యువకుడు క్రీడా పోటీల పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రామోజీ, ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్య, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, ఎర్రోల్ల బాబు, హరిబాబు, మొగిళి వెంకటరెడ్డి, నన్నెబోయిన రమేష్, ఇంద్రసేనారెడ్డి, విజేందర్, వీరన్న, అమీరోద్దిన్, బండి హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



దుగ్గొండి, జనవరి 14, ప్రభాతవార్త

సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సర్పంచ్ హింగోలి రాజేశ్వర్‌రావు, సొసైటి చైర్మన్ ఊరటి మోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో న్యూకాకతీయ హోమాలి సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే ఏ పనినైనా సాధించవచ్చున్నారు అనంతరం మహిళలు వివిధ రంగులతో ముగ్గులను వేశారు. అనంతరం ముగ్గులను పరిశీలించారు. మొదటి బహుమతి ఈసంపెల్లి స్వప్న, రెండో బహుమతి బొమ్మగాని ప్రియాంక, మూడో బముమతి పొగాకు దివ్య కన్సోలేషన్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో దెవలప్పర్ ఎగ్జిగూటివ్ డైరెక్టర్ పులిచేరు రాజశేఖర్, ఎంపిటిసి కొల్లూరి విజయ మోహన్‌రావు, ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ ఊరటి జూపాల్‌రెడ్డి, కక్కెర్ల సాంబయ్య, జంగిలి రవి, వెంకటేశ్వర్లు, కందిపెల్లి శంకర్, బొమ్మగాని రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు. కాగా మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మన గ్రోమోర్, ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఎంపిటిసి మోర్తాల రాజు, ఏరియా మేర్కెటింగ్ మేనేజర్ సునీల్‌రావు, మేనేజర్, నాగరాజు, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా పడి పశువుల అందాల పోటీలు

నర్సంపేట, జనవరి 14, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో శాంతి సేనా సేవా పరపతి సంఘం ఆధ్వర్యంలో పాడి పవువుల అందాల పోటీ నిర్వహించారు. శాంతి సేన అధ్యక్షుడు చిలువేరు కుమారస్వామి, గౌరవ అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, అతిథులుగా మున్సిపాలి చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్ జడ్పి వెంకటనారాయణగౌడ్, నామాల సత్యనారాయణ పాల్గొనగా ఈ పోటీలలో నర్సంపేట డివిజన్ నుండి పలు గ్రామాల ప్రజలు రైతులు పాడి పశువులచే పోటీల్లో పాల్గొనగా జోడి ఎద్దులు రాజారపు రాజయ్య ప్రథమ బహుమతి జోడి పొట్టేలు బెజ్జంగి రాజ్‌కుమార్, ఖానాపూర్ కుక్కలు కల్తీ రఘు, మేకల పోతు వేల్పుల విక్రం ద్వారకపేట అంద రమేష్, కోళ్ళ ఆవు పాలకు ప్రణయ్, చిలువేరు చిన్న రాజు, దూడ చింతాలు, నరేందర్, గాదె మజ్జిగ రాజు, నాడెం వీరన్నలు ప్రథమ బహుమతులు అందుకోగా ప్రతి పశువుకు ముందులు ఉచిత పంపిన కనికంటే శ్రీను మాధవి, కనికంటి కృష్ణ, వరంగంటి ప్రభాకర్లుఉ అన్నదాతలుగా, మరియు పశువులకి ఉచిత మందులు పంపిణీ చేయగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో మకర సంక్రాంతి వేడుకలు పోటేళ్ల కోళ్ల పందాలతో ప్రజలు అనేక రకాల ఆనందాన్ని ప్రోత్సహిస్తున్న రోజులలో గత 37 సంవత్సరాలుగా మన నర్సంపేటలో శాంతియుతంగా ఒకే పద్దతి శాంతి సేన సేవా అంటే శాంతి మార్గంలో నడిపిస్తున్న వారికి అభినందన కృతజ్ఞతలు తెలుపుతూ ఆనంద వ్యక్తపరిచి ఇట్టి కార్యక్రమంలో న్యాయ నిర్ణయితలుగా ఈగ సత్యనారాయణ మెండు అశోక్, సామేలు చిలువేరు కొమ్మాలు, చిలువేరు వెంకటేశ్వర్లు, బుర్రమోహన్‌రెడ్డి తౌటి వెంకటనారాయణ, రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు గ్రామాల నుండి రైతులు ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నల్లగుంటలో బిజెపి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**●రంగవల్లులు సంప్రదాయానికి ప్రతీక ●సర్పంచ్ మందల సుచరిత శ్రీధర్ రెడ్డి**



**వెంకటాపూర్, జనవరి 14, ప్రభాతవార్త :** రంగవల్లులు మన సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తాయని నల్లగుంట గ్రామ సర్పంచ్ మందల సుచరిత శ్రీధర్ రెడ్డి అన్నారు. మండలంలోని నల్లగుంట గ్రామంలో బిజెపి అనుబంధ బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు తంగళ్లపల్లి శ్రీలత ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకొని శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ అధ్యక్షతన జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు, జిల్లా కార్యదర్శి రవీంద్రచారి, విశ్వనాథ్, అనిల్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మందల రమణారెడ్డి, కారుపోతుల యాదగిరి గౌడ్ ఆలయ అభివృద్ధి చైర్మన్ మందల మధూకర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి గడ్డం శోభకు రూ. 2016 లు, ద్వితియ బహుమతి రెడ్డి స్రవంతి రూ. 1016 లు, తృతియ బహుమతి చిర్ర శిరీష రూ. 816 లు ఇవ్వడంతో పాటు పోటీలో పాల్గొన్న వారికి ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మందల ప్రభురెడ్డి, దాసరి రమేష్, పోశాల రమ, కొండ్ల కృష్ణమూర్తి, మేరుగు మల్లయ్య, పులి మధుసూదన్ రెడ్డి, బిజెపి నాయకులు రామగిరి శ్రీనివాస్, భూక్య సమ్మయ్య, రాజు నాయక్, తంగళ్లపల్లి శ్రీధర్, పోశాల కిరణ్, ముప్పిడి శ్రావణ్, బీట్ల ప్రసాద్, అజ్మీర సోనా సింగ్, కృపాన్వేష్, బానోతు రవికుమార్, గువ్వ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలేటి ఎల్లమ్మను దర్శించుకున్న దివ్యాంగులు

**పాలకుర్తి, జనవరి14 ప్రభాతవార్త :** మండలంలోని బమ్మెర గ్రామ శివారులోని ఆలేటి ఎల్లవ్వను దయన్న దివ్యాంగుల సేవాసమితి నియోజకవర్గ నాయకులు శనివారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శించుకున్న వారిలో సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, మండల అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామి, నాయకులు దిండిగాల వెంకన్న, భూక్య బింగు తదితరులు పాల్గొన్నారు.

# సార్లు మమ్ములను గాలికి వదిలేశారు

**●బిల్ట్ సమస్య ఎవరికీ పట్టదా ●బిల్ట్ కార్మికులపై కనికరం లేని ప్రభుత్వం ●వలస కూలీలుగా మారిన కార్మికులు ●60మందికి పైగా కార్మికుల మృత్యువాత ●బిల్ట్ సమస్య కోర్టులో ఉందంటూ దాట వేస్తున్న నాయకులు**




**మంగపేట జనవరి14, ప్రభాతవార్త** ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒక వెలుగు వెలిగిన బిల్ట్ పరిశ్రమలో నేడు మృత్యువు ఘంటికలు మోగుతున్నాయి. బిల్ట్ సమస్యను ప్రభుత్వం, నాయకులు గాలికి వదిలేశారు. ఒకప్పుడు దర్జాగా బ్రతికిన కార్మికులు నేడు దినసరి కూలీలుగా మారి జీవనం గడుపుతున్నారు. గత మూడు సంవత్సరాల క్రితం బిల్ట్ కాలనీలో కార్మికుల క్వార్టర్స్‌కి నీళ్ళు, కరెంట్ సరఫరాను నిలిపి వేసి కాలనీని అంధకారంలోకి నెట్టి వేశారు. దీనిపై ఎంత మంది నాయకులు వారి ఆత్మ సాక్షిగా పని చేశారో వారికే తెలియాలి. ఇంత ధారునానికి ఒడికట్టినా మన నాయకులు కార్మికులతో తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇది దేనికి సంకేతం నాయకులకు రాజకీయాలే ముఖ్యమా బిల్ట్ కార్మికుల సమస్య వారికి సంబంధం లేదా అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. తమను ఆదుకునే వారే లేరా అని ఆశగా ఎదురు చూస్తున్నారు.

బిల్ట్ కార్మికులు దానసరి కూలీలుగా మారి దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. చాలా మంది కార్మికులు ఇబ్బందులు పడలేక కుటుంబాన్ని పోషించ లేక ఆత్మహత్యలు చేసుకున్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక మొట్ట మొదటి సారిగా మూతపడిన పరిశ్రమ బిల్ట్ ఏఎన్నిక వచ్చినా నాయకులు కార్మికుల వద్దకు వచ్చి బిల్ట్ సమస్య మాసమస్య అని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి వెళ్ళిన నాయకులు ఎన్నికల తర్వాత మెఖం చాటేశారు. ఏటూర్‌నాగారం జెడ్పీటీసీ ఎన్నికల సమయంలో తనను గెలిపిస్తే బిల్ట్ సమస్యను పరిష్కరిస్తా అని తన ఎన్నికల హామీలో పొందుపరిచారు ప్రస్తుత జెడ్పీ చైర్మెన్, ములుగు జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు కుసుమ జగదీష్, ఆయన మంగపేట మండలానికి, కమలాపురం అనేక సార్లు వచ్చి వెళ్ళిన సందర్భం అనేకం ఉన్నాయి ఒక్కరోజు కూడా కార్మికుల వద్దకు వచ్చి వారి సమస్యలు అడగలేదు, సమస్యను పట్టించుకున్నదీ లేదు, అదే విధంగా ఒక కార్మికుడు బిల్ట్ బాయిలర్ ఎక్కి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నిస్తే ములుగు జిల్లా నాయకులు, ఏటూర్‌గారం వాసి కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు(లక్ష్మణ్‌బాబు) కమలాపురంలోని బిల్ట్‌కు చేరుకుని తాను మంత్రులతో మాట్లాడతా అని తెలిపినా ఆకార్మికుడు తాను ఆత్మహత్య చేసుకుంటేనైనా బిల్ట్‌లో మిగతా కార్మికులకు అయినా న్యాయం జరుగుతుందని తెలిపి నాయకుల మాటలు వినను అని తెలపడంతో ఆయన వెంటనే ఎంపీ కవితకు ఫోన్ చేసి మాట్లాడారు కార్మికుల సమస్య తనకు తెలుసునని త్వరలోనే కార్మికుల సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి కేసీఆర్ వద్దకు తీసుకెళ్ళు తానని త్వరలోనే కార్మికులను కలుస్తానని తెలిపిన ఎంపీ కవిత ఆహామీని మర్చిపోయారు. బిల్ట్ కాలనీకి కరెంట్ ఇచ్చే భాధ్యత నాది అని ధీమాగా చెప్పారు నేటికి ఆహామీ నేరవేర లేదు. తనను ఎంపీగా గెలిపిస్తే బిల్ట్ సమస్యను పరిష్కరిస్తా అని తెలిపారు. ఒక్క రోజు కూడా బిల్ట్ కార్మికులను పరామర్శించింది లేదు కార్మికులు కరెంట్ చూడక కనీసం 3సంవత్సరాలు అవుతుంది చీకటిలోనే మగ్గుతున్నారు. కనీసం త్రాగటాకినికి నీళ్ళుకూడా వారికి కరువయ్యాయి. వారు కరోనా సమయంలో ఆర్ధాకలితో అలమటిస్తుంటే నాయకులు కార్మికుల వైపు చూసింది లేదు. ఎక్కడో అడవుల్లో, మారుమూల గ్రామాలల్లో బస్సు సౌకర్యం లేని గ్రామాలకు సైతం త్రాగునీరు, విధ్యుత్ సరఫరా చేస్తున్న ప్రభుత్వం కమలాపురం టౌన్‌షిప్‌లో ఉంటున్న కాలనీకి వారికి కనీస అవసరాలు అయిన త్రాగు నీరు, విధ్యుత్‌కు వారు అర్హులు కారా, బిల్ట్ కార్మికులు చేసిన తప్పు ఏమిటి బిల్ట్‌లో ఉధ్యోగులుగా పని చేయడమేనా నాయకులు వచ్చి మీసమస్య మేము పరిష్కరిస్తామని తెలపడంతో వారి మాయమాటలు నమ్మి వారికి ఓట్లు వేసి గెలిపించడమేనా అసలు బిల్ట్‌లో ఏమి జరుగుతందో అందరికీ తెలుసు కానీ ఎవరికీ సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తుంటారు. తెలంగాణా ఉధ్యమంలో అన్ని జెండాలను పక్కన పడేసి తెలంగాణా జెండా పట్టుకున్న కార్మికులకు తెలంగాణా ప్రభుత్వం వచ్చిన తార్వాత తగిన బుద్ది చెప్పింది. ములుగు ఎమ్మెల్యే సీతక్క కొన్ని సందర్భాల్లో అసెంబ్లీలో, అనేక సందర్భాలో బిల్ట్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళినా ఉపయోగం లేకుండా పోయింది. కనీసం కార్మికుల తరుపున పోరాటం చేసి కార్మికులకు త్రాగు నీరు, విధ్యుత్ ఇప్పించడంలో విఫలమయ్యారనే చెప్పాలి, ములుగు నియోజకవర్గంలో ఇంత పెద్ద బిల్ట్ ఫ్యాక్టరీ మూతపడితే సీతక్క చేసిన ప్రయత్నం ఏమిటనేది ప్రశ్నార్ధకం. ఎక ఎమ్మెల్యే తలుచుకుంటే కాలనీకి కరెంట్, నీళ్ళురావా, ఎందుకు మన నాయకులకు బిల్ట్ కార్మికులపై వివక్ష, కార్మికులపై నాయకులు చవతి తల్లి ప్రేమ చూపుతున్నారు. కార్మికులను ఆదుకోని నాయకులు వచ్చే ఎన్నికల్లో ఏమొఖం పెట్టుకుని వచ్చి కార్మికులను ఓట్లు అడుగుతారు. ఇప్పటికైనా మన నాయకులు మారి బిల్ట్ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేయాలి, కోర్టులో సమస్య ఉంటే కాలనీకి కరెంట్ ఇవ్వడానికి అభ్యంతరాలు ఏమిటన్నది నాయకులు ఆలోచించాలి.

# ములుగు వార్త

## రామప్పను సందర్శించిన రెడ్కో చైర్మన్

**రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి**



వెంకటాపూర్, జనవరి 14, ప్రభాతవార్త : యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్ రెడ్డి సతీసమేతంగా శుక్రవారం సందర్శించుకున్నారు. ఆలయ పూజారులు వారిని సాదరంగా ఆహ్వానించి రామలింగేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ రామప్ప ఆలయంలోని శిల్పకళా సంపదను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామప్ప దేవాలయం అభివృద్ధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్దతో ముందుకు పోతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో రామప్ప దేవాలయం మరింత అభివృద్ధికి నోచుకోనుందని అన్నారు. రామప్ప దేవాలయం యునెస్కో గుర్తింపు పొందాక ములుగు ప్రాంతానికి కాకుండా తెలంగాణ రాష్ట్రంతో పాటు భారతదేశానికి ప్రపంచ స్థాయిలో ఎంతో గుర్తింపు వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

## కనుల పండువగా గోదారంగనాథుల కళ్యాణం



**గార్ల, జనవరి14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నారాయణస్వామి దేవాలయంలో శనివారం ఉదయం 10గంటలకు అంగరంగ వైభవంగా అమ్మవారికి, స్వామివారికి కళ్యాణం మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. జిల్లాలోనే చరిత్ర ప్రసిద్ది గాంచి దేశంలోనే అరుదుగా వెలిసే శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగాను సిరి సంపదలను కటాక్షించే సుందర మూర్తులు శ్రీగోదా రంగనాధులు మండల కేంద్రంలో కొలువైనారు. ధనుర్మాసవ్రత మహోత్సవాలలో భాగంగా శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో వంశపారంపర్య అర్చకులు కాందూరి లక్ష్మీనారాయణ చారీలు నిత్యం స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేకపూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా 30వ రోజు భోగి పర్వదినాన శ్రీగోదాలక్ష్మీనారాయణ స్వామికి కళ్యాణం జరిపించడం ఆనవాయితీ. రంగు రంగుల పూలతో ఆలయంలోని కళ్యాణ మండపాన్ని సుందరంగా అలంకరించినారు. సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ పద్మావతి దంపతులు, బనుకు శ్రీనివాస్ యాదవ్ ప్రమీల, మాటేటి హరిప్రసాద్ పద్మజ దంపతులు, పుల్లఖండం వేణుగోపాల్ కవిత దంపతులు కళ్యాణ ఘట్టంలో పీఠలమీద కూర్చోని అమ్మవారికి భక్తి శ్రద్దలతో పట్టువస్త్రాలు సమర్పించినారు. అర్చకులు తొలుత అమ్మవారికి, స్వామివారికి అభిషేకం జరిపించి, నూతనపట్టు వస్త్రాలు సమర్పించి గజమాల పూలదండలతో అలంకరించి భక్తుల జయ జయద్యానాల మద్య అమ్మవారిని కళ్యాణమండపంలోకి వేంచేపుచేశారు. భక్తుల గోవిందా నామస్మరణతో ఆలయం మారు మ్రోగింది. అర్చకులు కాందూరి లక్ష్మీనారాయణ చార్యులు సన్నాయి మేళతాళాలు, వేదమంత్రాలు నడుమ గోదారంగనాథులకు విక్షేసకపూజ, కంకణధారణ, కన్యాదానంచేసి జిలకరబెల్లం ఉంచుతు కళ్యాణతంతు ముగించారు. బూడిద అరుణ్‌గౌడ్, రాణి దంపతులు స్వామి వారికి ప్రసాదాలను సమర్పించగా, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో పుల్లఖండం రమేష్‌బాబు, తిరుమల తిరుపతి దేవస్థాన ప్రచారమండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్, వేమిశెట్టి శ్రీనివాస్, కవిత, పబ్బిశెట్టి రంగారావు, తరంగణి, అజ్మీరశ్రావణి, అనుప్రియ, శ్రావణి, మాటేటి స్వాతి, కంఠంలక్ష్మీ, అధికసంఖ్యలో మహిళలు, భక్తిశ్రద్దలతో కళ్యాణతంతును తిలకించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# మొరం దందాలో మొనగాడు

**●అర్ధరాత్రుల్లు మొరం లారీలతో హల్‌చల్ ●ట్రాక్టర్ డ్రైవర్ నుండి లారీల ఓనర్ల వరకు ●మట్టి మాఫియాతో కోట్లకు పడగెత్తిన ఘనుడు ●పుణ్యేలు కేంద్రంగా ఐదు ఏల్లుగా వ్యాపారం**



**మామునూర్ ప్రభాతవార్త జనవరి 14:** రౌడీయిజం, రాజకీయం, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసి కోట్లు సంపాదించే వారిని ఇప్పటి వరకు చూశాం. ట్రాక్టర్ డ్రైవర్‌గా జీవితాన్ని ఆరంభించిన ఓ సాదా సీదా వ్యక్తి ఐదేల్లల్లో అరకోటి కారుతో అరడజను లారీలతో కోట్లకు పడగెత్తాడు. జిల్లా స్థాయిలో అదికారులతో పాటు అదికార ప్రజా ప్రతినిధులను సైతం తన కను సైగల్లో నడిపించే స్థాయికి ఎదిగాడు. జిల్లాలో ఎక్కడ మొరం వాసన కనబడినా రాత్రి పగలు లేకుండా అక్కడ వాలి పోయి వ్యవహారం చక్కదిద్ది తన గుప్పిట్లోకి తెచ్చుకుంటాడు. అర్ధరాత్రులు మొరం తరలిస్తాడు అందరి జేబులు నింపి తన జేబులు నింపు కుంటాడు. పుణ్యేలు టూ జిల్లా కేంద్రం ఎక్కడైనా మొరం దందా మొనగాడు గురించి తెలిస్తే నోరు ఎల్లబెట్టాల్సిందే..

**అంతా ఆయన ఇష్టం..**

వరంగల్ జిల్లా పుణ్యేలు సమీపంలో ఒడ్డెర గ్రామంకు చెందిన ఈయన గారి వృత్తి మట్టి మొరం దందా కోసం ఎంతకైనా తెగించే కాడికి ఎదిగాడు. ట్రాక్టర్ డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తూ ఆర్థిక పరిస్థితులను అదిగ మించడానికి అడ్డదారులు తొక్కుతూ అడ్డగోలుగా సంపాదిస్తున్నాడు. ఉమ్మడి జిల్లాలో తరాలపల్లి, కొండపర్తి, కడిపికొండ, సింగారం, చెన్నారం, పెద్దాపురం, ఆరెపల్లి, గవిచర్ల, ఏనుగల్లు, మేలైనా మొరం కేంద్రాలకు రారాజుగా చక్రం తిప్పుతున్నాడు. నామమాత్రపు లీజులతో ప్రభుత్వ ప్రైవేట్ అగ్రి కల్చర్ ల్యాండ్ ఏదైనా సరే తనదైన పద్దతిలో తెల్లవార్లు మొరం తరలించడం ఈయనగారి ప్రత్యేకం. అక్రమ వెంచర్లకు తోడు అక్రమ మొరం ట్రిప్పుకు పది నుండి పదహేను వేల వరకు అయినా దర్జాగా మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం కొనసాగుతోంది. అది . కారులు అధికార ప్రజాప్రతినిధులు అండదండలు ఉండడంతో నన్ను ఆపేవారు ఎక్కడా అనే అహంకారంతో మొరం దందా కొనసాగిస్తున్నాడు.

**ఆపేవారు ఎక్కడా..**

మొరం వ్యాపారం చేయాలంటే ప్రభుత్వ స్థలాలు లేదా వ్యవసాయేతర వ్యక్తి గత స్థలాలు ఏవైనా సరే ప్రభుత్వం నిబంధనల మేరకు మట్టిని తోడు కుని విక్రయించాలి. కానీ ఇక్కడా ఏ స్థలం అయినా ఇష్టా రాజ్యంగా తోడుకోవడం సంపాదించు కోవ దంగానే కొనసాగడం పై సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. అర్ధరాత్రుల్లు నగర శివార్ల నుండి నగరంలోకి మొరం లారీలు వచ్చి డంపు చేస్తున్నా అడిగే నాధుడు లేకపోవడం పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అర్ధ రాత్రులు నగర చివర గ్రామాలు విలీన గ్రామాల ప్రజలు నిద్ర పోలేని పరిస్థితులు ఉన్నాయని. సంబంధిత అదికారులకు పిర్యాదు చేసినా పట్టిచ్చు కోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇలాంటి మట్టి. మొరం మోసగాల్లకు అడ్డుకట్ట వేయక పోతే వ్యవసాయ, ప్రభుత్వ భూములు కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందని అంటున్నారు.

# మంత్రిని ఆహ్వానించిన డిఎంఅండ్‌హెచ్ఓ



**ములుగు, జనవరి 14, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో నిర్వహించే రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమానికి హాజరుకావాలని ములుగు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అల్లెం అప్పయ్య మంత్రి సత్యవతి రాథోడ్‌ను మహబూబాద్ మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుక్రవారం ఆహ్వానం పలికారు. ఈ నెల 18న సిఎం కేసిఆర్ ఆధ్వర్యంలో చేపట్టే కంటి వెలుగు కార్యక్రమానికి తప్పక హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి సంబురాలు

**మసన్‌పర్తి ప్రభాతవార్త జనవరి 14:** భోగి పండగ పరస్కరించుకుని హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి సంభురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ కార్పోరేటర్ గురు మూర్తి శివకుమార్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామచంద్రారెడ్డిలు పాల్గొని భోగి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి సుఃఖ సంతోషాలతో తులదూగాలని ప్రతి కుటుంబం ప్రతి గ్రామం బాగుండాలని వాకింగ్‌తో అందరూ ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రదాన కార్యదర్శి ఆకుతోట రమేష్, వాకర్స్ కమిటి సభ్యులు సీనియర్స్ సిటీజన్స్ స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# దేశప్రగతికి విద్యార్థులు ఆదర్శం కావాలి

**-కబడ్డీ క్రీడలో పాలకుర్తి త్రిషితకు పథకాల పంట -దేశానికి తలమానికంగా వెలసిన త్రిషిత టీం -కాటాపురం విద్యార్థులు అన్నింటిలో మిన్నంటిన ప్రతిభ -ఇంకా ఎదగాలని పాలకుర్తి శైలజ, సాయిబాబా వెల్లడి**





**తాడ్వాయి, ప్రభాతవార్త :** దేశప్రగతికి విద్యార్థులు ఆదర్శంగా నిలవాలని ఇందుకు ఉదాహరణగా ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కాటాపురంకు చెందిన పాలకుర్తి త్రిషిత కబడ్డీ టీం ఆదర్శంగా నిలిచింది. నేపాల్ దేశంలో ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ క్రీడలు నడుస్తున్నాయి. 16 దేశాలకు చెందిన కబడ్డీ క్రీడాకారుల టీంలు పాల్గొన్నారు. ఇందులో త్రిషిత టీం ప్రతిభను కనపరిచి అన్ని దేశాల కంటే ఇండియా టీం గెలుపొంది బంగారు పథకాన్ని సాధించాయి. అంతేకాకుండా జిల్లా నుండి ప్రపంచ స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో ఎదగడం దేశానికే తలమానికంగా నిలిచారు. కాటాపురంకు చెందిన విద్యార్థులు అన్నింటిలోను .. మిన్నంటిన ప్రతిభను చాటుతున్నారని ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాలు అధికారులు ప్రశంసిస్తున్నారు. ఇంకా ఎదగాలని, అప్పుడే దేశానికి గర్వకారణంగా ఉంటుందని పాలకుర్తి శైలజ, సాయిబాబాలు అభిప్రాయపడ్డారు.

# ప్రభుత్వ నిషేదిత వస్తువులు అమ్మకాలు జరిపితే చర్యలు తప్పవు

**గార్ల, జనవరి14 ప్రభాతవార్త:**



మండలంలో ప్రభుత్వ నిషేదిత మాంజాదారాల అమ్మకాలు జరిపితే చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని ఎస్సై బాణోత్ వెంకన్న హెచ్చరించారు. మాంజాదారాలు విక్రయాలపై శనివారం పోలీస్ సిబ్బందితో మండల కేంద్రంలోని పలు దుకాణాలను తనిఖీలు చేసి మాంజాదారాలతో ప్రాణాపాయం ఉందని వాటిపై దుకాణాదారులకు వివరించి అవగాహన కల్పించి పలు సూచలను చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతియేటా పిల్లలు గాలిపటాలు ఎగురవేస్తుంటారని, ఆదిన్నారులు ఎగురవేసే గాలిపటాలకు మంజాదారాలను వాడటం ప్రమాదం పొంచిఉందన్నారు. చైనామంజా దారాలతో మనుషులకు, పక్షుల కూడ ప్రాణాలకు ప్రమాదం ఉందని, అటువంటి దారాలను అమ్మరాదని వాటిపై ప్రభుత్వ నిషేదం ఉందని, దిక్కరించి అమ్మకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వ్యాపారస్తులకు తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

# ఘనంగా సంక్రాంతి క్రీడోత్సవాలు



**జనగామ టౌన్, జనవరి14 ప్రభాతవార్త :** జనగామ పట్టణంలోని 17వ వార్డులో శనివారం వార్డుకౌన్సిలర్ జక్కుల అనిత వేణు మాధవ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వార్డు యువతకు క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కౌన్సిలర్ టాస్‌వేసి క్రికెట్ ఆడి క్రీడోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని వార్డులోని యువత మొత్తం కలిసి ఐకమత్యంతో ఎన్నో ఏళ్లుగా క్రీడలను నిర్వహించుకోవడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుయువకులు కేమిడిక్రిష్ణ, కందుల రాజు, కూరపాటి రాజు, జయకృష్ణ, పండుగసాయి, మాటూరి శ్రీనివాస్, మార్క ప్రవీణ్, చింతకింది నరేష్, రాఘవేందర్, చిగురు నవీన్, కిరణ్, ఆకాష్, గుండా శ్రీను, నూనె నవీన్, సంతోష్, బాను, మహేశు, శ్రీకాంత్, శ్రీనివాస్‌తోపాటు వందమంది యువకులు పాల్గొన్నారు.

# నేడు ఘనంగా బంజర మల్లన్నకు బోనాలు



**దేవరుప్పుల, జనవరి14 ప్రభాతవార్త :** మండలంలోని పెద్దమదూరు గ్రామ శివారు బంజర గ్రామంలో ప్రతియేటా సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని బంజర మల్లికార్జునస్వామి జాతర నిర్వహిస్తుంటారని, ఈవిషయమై శనివారం జోగు బ్రదర్స్ ఆధ్వరనయంలో ఆనవాయితీగా పెద్దమదూరు గ్రామం నుంచి మహిళలు పెద్దఎత్తున బోనాలు ఎత్తుకుని తరలివచ్చి అంగరంగ వైభవంగా స్వామివారికి సమర్పించారు. ఆదివారం జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తాగునీరు, విద్యుత్, ఇతర వసతులు సర్వం సిద్ధంచేసినట్లు నిర్వాహకుడు పెద్దమదూరు గ్రామ మాజీ ఎంపీటీసీ జోగు బిక్షపతి తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీ గోదాదేవి తిరు కళ్యాణ మహోత్సవం

-పాల్గొన్న తూర్పు ఎమ్మెల్యే దంపతులు, కార్పోరేటర్లు



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
ఓరుగల్లు చరిత్రకు నిలువెత్తు నిదర్శనం వరంగల్ నగర నడి బొడ్డున స్వయంభుగా వెలసిన శ్రీ దేవి భూదేవి నీలాదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామి పరమ పవిత్ర మైన దివ్యసన్నిధానమందు ధను ర్మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవం వరయోగుల శ్రీనివాస స్వామి, గోపాల వ్యవస్థాపకులు వరయోగుల లక్ష్మణస్వామి ఆధ్వర్యంలో వైభవం గా జరిగింది. ఈ కళ్యాణ మహో త్సవానికి ముఖ్యఅతిథులుగా వరం గల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునని నరేందర్ వాణి దంపతులు, కార్పో రేటర్లు విచ్చేసి ప్రత్యేక పూజలతో పాటు కళ్యాణ మహోత్సవాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు భక్తులతో కలిసి తిలకించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ ఎంతో చరిత్ర గల శ్రీ గోవిందరాజుస్వామి దేవాలయంలో లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో భాగస్వాము లవ్వడం మా పూర్వజన్మసుకృతం అని అలాగే ఈ ఆలయ అభివృద్ధికి తప్పక తన వంతు కృషి చేస్తానని ముఖ్యంగా ప్రజలందరికీ సంక్రాం తి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ ప్రధానార్చకులు మాట్లాడుతూ ఈ కళ్యాణ మహోత్సవాన్ని ఇంత గొప్పగా నిర్వహించేందుకు ముందు కొచ్చిన దాతలకు, సహకరించిన ప్రజాప్రతినిధులకు భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు చింతా కుల అనిల్, దిడ్డి కుమారస్వామి, ముష్కమల్ల సుధాకర్, భోగి సువర్ణ సురేష్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు చింతాకుల సునీల్, గోరంట్ల మనోహర్, గోవిందరాజస్వామి దేవాలయ అర్చకులు జగన్నాథ కిరణ్‌స్వామి, వరయోగుల క్రాంతి కుమార్ వేణుమాధవ్ స్వామి, జగన్నాథం రామస్వామి, చింతా కుల సంతోష్, ఆలయ కార్యనిర్వా హణాధికారి వై. రత్నాకర్ రెడ్డి, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యు లు ఇప్పు ఆదినారాయణ, పారిశ శ్రీనివాస్, చిమ్మల రాజేందర్, బండ శ్రీనివాస్, రాపాక ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.




## నగర ప్రజలకు సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు

-నగర మేయర్ గుండు సుధారాణి



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
గ్రేటర్ వరంగల్ నగర ప్రజలందరికీ నగర మేయర్ గుండు సుధారాణి సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరంలో పండుగలు నగరవాసులలో ఆనందమయ స్ఫూర్తి ని పెంపొందించడమే కాకుండా కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంట్లో ఆనందోత్సాహాలతో సంక్రాంతి పండుగను జరుపుకో వాలని, అలాగే శ్రీ భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ: సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

**మామునూర్ ప్రభాతవార్త జనవరి 14:**
ఖిలావరంగల్ మండలం రంగశాయిపేట ఏరియా కమిటీ జక్కలొద్ది లక్ష్మీపురం సిపిఎం పార్టీ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, కెవిపిఎస్ ఐద్వా సిఐ టియు ప్రజానాట్య మండలి ఆవాజ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సంధర్బంగా శనివారం ముగ్గుల పోటీ నిర్వహించారు. జక్కలొద్ది బెస్తం చెరువు వివిధ ప్రాంతాల మహిళలు ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రంగయ్య, రంగశాయి పేట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ ముఖ్య అతిదులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ



సందర్భంగా వాను మాట్లాడుతూ ఐక్యత కోసం ఆటలు దేశ ప్రగతి కోసం పాటలు మహిళల పరోగతి కోసం ఇలాంటి ముగ్గుల పోటీలు ఉపయోగ పడురాయని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సామాజిక అభ్యు దయ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.సాంబమూర్తి, ఎస్ ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్, కెవిపి ఎస్ ఏరియా కార్యదర్శి ఉసిల్ల కుమార్, ఐద్వా ఏరియా మహిళా కార్యదర్శి మాలోతు ప్రత్యూష, సిఐటియు ఏరియా కన్వినర్ గణిపాక ఓదేలు, ప్రజానాట్య మండలి అధ్యక్షుడు దసరావు అనిల్, కార్యదర్శి దుర్గయ్య, సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు, ఆవాజ్ కమిటి కార్యదర్శి ఎండి అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## మాదం బిక్షపతి కుటుంబాన్ని ఆదుకోవాలి

**జిఎంపిఎస్ డిమాండ్**



**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 14:**
మండలంలోని దండెపల్లి గ్రామానికి చెందిన మాదం బిక్షపతికి సంబంధించిన 656 గొర్రెలు బుదవారం రైలు ప్రమాదానికి గరై చనిపోయిన విషయం తెలుసుకున్న గొర్ల కాపర్ల సంఘం జిల్లా నాయకులు లింగయ్య వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదం బిక్షపతి కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే సతీష్ బాబు ప్రభుత్వంతో మాట్లాడి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జీవనోపాది కోల్పోయిన వారి కుటుంబానికి గొర్ర కాపరులు సంఘం కుడా ఆర్థికంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల కాపరుల సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి వేల్పులు రమేష్, ఉపాద్యాక్షులు ఎల్లబోయిన రవిందర్, రాష్ట్ర చైర్మన్ దూది మెట్ల బాలరాజు, పశు సంవర్దక శాఖ జాయింట్ డైరెక్టర్ కెవి.నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రుని జాతరకు అశేష భక్త జనం

◆ భోగిరోజు కుమ్మరుల తొలి ఎడ్ల బండి ఊరేగింపు
◆ శాలి వాహనుల వీరమాత్యంతో భోనం సమర్పణ



**బీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 14:**
కొత్తకొండ బీరభద్రుని జాతరకు భోగి పండగ రోజున భక్తజనంతో సముద్రంగా మారి పరవల్లు తోక్కింది. శనివారం భోగి పండగ సంధర్బంగా స్వామివారికి ప్రత్యేక అబిషేకాలు అమ్మవారికి చక్రార్చన పవావరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కిటకిటలాడుతూ కిడిపికొండ ఉల్లిగడ్డ దామెర శాలివాహన కుమ్మరుల ఎడ్లబండ్లతో ఊరేగింపుగా దేవస్థానంకు చేరుకున్నాయి. భోనం గద్దె వద్ద శివసత్తుల నృత్యాలతో వీర భోనంతో ఆలయ ప్రవేశం చేసి స్వామివారిక అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ప్రత్యేక పోలీసు బలగాలతో కుమ్మరుల ఎడ్లబండ్లతో వీర భోనంతో ఊరేగింపు ఆనవాయితీగా వస్తుంది. మకర సంక్రాంతి పర్వదినం సంధర్బంగా వీరభద్రునికి కోరమీసాలు సమర్పించడం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో భక్తులకు కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్మకం. ప్రత్యేక భద్రత వీరభద్రున్ని దర్శించుకోడానికి జాతీయ సిపిఐ కార్యవర్గ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు, తన కుమారుడు వడితల ఇంద్రనీల్ సతీ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. జాతరకు వస్తున్న లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఈవో కిషన్ రావు, సిఎఫ్‌వో సునీత ప్రత్యేకంగా పర్యవేక్షణ నిర్వహించారు. ఎలాంటి అసాంగిక సంఘటనలు జరగకుండా ఎల్కతుర్తి సిఐ శ్రీనివాస్ ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఎంపిడివో ఆధ్వర్యంలో వివిద గ్రామాల పంచాయితి సెక్రెటరీలతో శానిటైజేషన్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు మంచినీటి సౌర్యం కల్పించారు.

## వీరభద్ర భక్తులకు వృక్ష ప్రసాద పంపిణీ



**బీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 14:**
కొత్తకొండ వీరభద్రున్ని దర్శించుకున్న భక్తులకు శనివారం వృక్ష ప్రసాద దాత జనపరెడ్డి సరెందర్ రెడ్డి వృక్ష ప్రసాదంగా ఔషద మొక్కలను పంపిణీ చేశాడు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మకర సంక్రాంతి పర్వదినం పరస్కరించుకుని భోగి రోజున భక్తులకు ఔషద మొక్కను పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ప్రతి ఒక్క భక్తుని ఇంట్లో ఒక ఔషద మొక్క ఉండాలనే సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈ అలవాటుతో ప్రతి ఒక్కరూ భావి తరాల వారికి మొక్కలు నాటే సంస్కారాన్ని అందించేలా అలవాటు కావాలని ఆశా భావం వ్యక్త చేశారు.

# వడ్లు కొనుగోలులో కమలాపూర్ మొదటి స్థానం

**అందిరి సహాయంతో సొసైటీ అభివృద్ధి**

**కమలాపూర్ ప్రభాతవార్త జనవరి 14:**
వడ్లు కొనుగోలులో కమలాపూర్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం జిల్లాలోనే ప్రదమ స్థానంలో నిలిచిందని ప్యాక్స్ చైర్మన్ పేరాల సంపత్ రావు అన్నారు. ఈ సందర్భగా వంగపల్లి బిఆర్ఎస్ పాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం పేరాల సంపత్ రావు మాట్లాడుతూ వ్యవసాయ సహకార పరపతి సంఘంను జిల్లాలో ప్రదమ స్థానంలో రావడానికిఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి. కమలాపూర్ గ్రామ రైతులు. అదికారుల కృషి మరవలేనిదని అన్నారు. అందిరి సహాయ సహకారాలతో సహకార సంఘాన్ని మరంత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆకునూరి సాంబయ్య, ఎలుకటి అనిల్, ఆకునూరి సారంగం, చిలువేరు రామస్వామి, వేలుపుల కుమారస్వామి, అంకిల్ల



మాణిక్యం, అంకిల్ల రమేష్, కాంతారావు, నరేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహాభావం పెంపొందుతుంది

రఘునాథపల్లి, జనవరి14 (ప్రభాతవార్త) : యువత క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే టి.రాజయ్య అన్నారు. శనివారం మండలంలోని ఆంధ్రతండాలో రైస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండలస్థాయి వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారులతో కొద్దిసేపు వాలీబాల్ ఆడి సందడి చేశారు. అనంతరం సర్పంచ్ బానోతు బన్ను సూర్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తండాలను గ్రామపంచాయితీలు చేసి గిరిజనుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అధికప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. క్రీడలతో స్నేహాభావం, దేహదారుఢ్యంపెరగడంతో పాటు మానసిక ఉత్సాహం కలుగుతుందన్నారు. గిరిజన యువకులు ఐకమత్యంతో క్రీడలు నిర్వహించుకోవడం అభినందనీయమని కొనియాడారు. క్రీడల నిర్వహణకోసం రూ.15 వేలు అందచేశామన్నారు. తండాల్లో రూ.10 లక్షలతో సీసీరోడ్లు, ఇంటిస్థలాలు ఉన్నవారికి 20ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం రైస్ యూత్ అసోసియేషన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి యూత్‌జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లాసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ నామాల బుచ్చయ్య, ఎంపీటీసీ బానోతు భిక్షపతినాయక్, సర్పంచ్‌లు ధరావత్ రమేష్, బానోతు అనసూర్య, ఉపసర్పంచ్‌వెంకట్, యూత్ అధ్యక్ష, కార్యదర్శులు మాలోతు రాజేశ్వర్‌నాయక్, భూక్య శ్రీను, హరికృష్ణ, చంద్రశేఖర్, నరేందర్, రాజేష్, రవికుమార్, సంతోష్, సురేష్ తిప్పారపు రమ్య, కొడిదేటి శంకర్, ముక్క పరుశరాములు, హరీష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా గోదాదేవి కల్యాణం

జఫర్‌గడ్, జనవరి14 (ప్రభాతవార్త) : మండలంలోని కూనూరు గ్రామంలోగల రంగనాయకి దేవాలయం జఫర్‌గడ్ మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలోగల సీతారామచంద్రస్వామి ఆలయాల్లో అంగరంగ వైభవంగా గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని వేదపండితుల మంత్రోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా కనులపండుగ నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని భోగి పండుగ సందర్భంగా ఆలయాల్లో గోదాదేవి కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఇట్టి కల్యాణాన్ని తిలకించేందుకు గ్రామస్థులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి కృపను పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నెల్లుట్ల ఒకలాదేవి అర్చకులు శ్రీనివాసాచార్యులు కృష్ణమాచార్యులు వెంకన్నచార్యులు వెంకటాచలం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా రంగు రమేష్



స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి14 (ప్రభాతవార్త) : స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్‌పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన రంగు రమేష్ నియమితులయ్యారు. ఈసందర్భంగా శనివారం ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను రంగురమేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్నారు. తనమీద నమ్మకంతో సోషల్‌మీడియా ఇన్‌చార్జిగా నియమించినందుకు ఎమ్మెల్యేకు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, చిల్పూర్‌గుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, పీఆర్‌వో మహేందర్‌రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ పోలేపల్లి రంజిత్‌రెడ్డి, ఎంపీటీసీ యాదగిరి, నియోజకవర్గ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ గద్దమీది వెంకటస్వామి, మార్కెట్ డైరెక్టర్లు బత్తుల రాజన్‌బాబు, రంగుహరీష్, తాటికాయల వరుణ్ పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి కబడ్డీపోటీలో విజేతగా గొట్టిపర్తిజట్టు

కొడకండ్ల, జనవరి14 (ప్రభాతవార్త) : మండలంలోని హక్యాతండా గ్రామ పరిధిలో గుగులోతు సైదులు స్మారకార్థం జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు జరిగాయి. పోటీల్లో పాల్గొన్న జట్లలో మొదటిస్థానాన్ని గొట్టిపర్తి జట్టు గెలిచింది. ఈ జట్టుకు మొదటి బహుమతిగా రూ.7116లను అందచేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ స్టేట్ డైరెక్టర్, దళితరత్న అందె యాకయ్య ఈపోటీలో రెండవస్థానం గెలుచుకున్న హున్సేన్ తండా జట్టును అభినందించారు. అందే యాకయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ గ్రామస్థాయి క్రీడాప్రాంగణాలను ఏర్పాటు చేసి యువత క్రీడారంగంలో ముందుండాలని వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నిరకాల వసతుల ఏర్పాటు చేస్తున్నారని కేసీఆర్ ఆదేశాల మేరకు మంత్రివర్యులు దయాకర్‌రావు రాష్ట్రంలోని క్రీడాప్రాంగణాలను పరిశీలిస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా కృషిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాగ్యనాయక్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, బీఆర్‌ఎస్‌పార్టీనాయకులు, పీఈటీలు పాల్గొన్నారు.





# అమ్మచారిటబుల్ ట్రస్టు చేయూత

పాలకుర్తి, జనవరి14 (ప్రభాతవార్త) : మండలకేంద్రానికి చెందిన కుశంగుల వద్మ అనారోగ్యంతో బాధపడుతు ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న విషయాన్ని తెలుసుకున్న అమ్మ చారిటబుల్‌ట్రస్టు ప్రతినిధులు శనివారం బియ్యం,నిత్యావసర వస్తువులు అందించి మనోధైర్యం కల్పించారు. ఈసందర్భంగా ట్రస్టు ప్రతినిధులు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి ముందుకు వస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, బీజేపీ నాయకులు దుంపల సంపత్, సోమేశ్వర్, కుటుంబ సభ్యులు, కుశంగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# కోరిన వారికి కొంగుబంగారం ఆలేటి ఎల్లవ్వ



పాలకుర్తి, జనవరి14 (ప్రభాతవార్త) : కోరుకున్న వారికి కొంగుబంగారంగా కోరిన వారి మొక్కులు తీర్చే ఆలేటి ఎల్లవ్వ అని భక్తుల విశ్వాసం. మండలంలోని బమ్మెర గ్రామశివారులోని ఆలేటి ఎల్లవ్వ జాతరకు ముస్తాబు అయ్యింది. కోరుకున్న వారికి కోరుకున్నంత భాగ్యములు కలుగచేసి నాస్తికులను ఆస్తికులుగా చేసే మహత్తు ఆ తల్లి వరమని భక్తుల విశ్వాసం. గుడిముందు ఉన్న తాటిచెట్టువద్ద వరంపడితే తాటిచెట్టుపై నుంచి పసుపు కుంకుమ పడుతుందని భక్తుల విశ్వాసం. నేడు ఆదివారం సాయంత్రం బండ్లు తిరుగుట, సోమవారం రోజున పట్నాలు వేసి బోనాలు అమ్మవారికి సమర్పిస్తారు. జాతరకు మండలంలోని పలు గ్రామాలను కాకుండా వరంగల్ హన్మకొండ సూర్యాపేట జిల్లా లనుంచి భక్తులు తరలివస్తారు. ఆలేటి ఎల్లవ్వ జాతర పనులను ఎంపిపి నల్లనాగిరెడ్డి పర్యవేక్షించారు. ఆయన వెంట ఆయా గ్రామాల సర్పంచ్‌లు జలగం నాగభూషణం, వి.యాకాంతరావు, రజిత, పీఏసీఎసన చైర్మన్ మైసిరెడినడ, రాపాక సత్యనారాయణ, యాకయ్య, శ్రీనివాస్, కర్ణాకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు భోగిపండ్ల వేడుక



జనగామ కల్చరల్, జనవరి14 (ప్రభాతవార్త) : భోగిపండుగ సందర్భంగా జనగామ పట్టణంలోని గుండ్లగడ్డ కాలనీలో చిన్నారులకు భోగిపండ్లు పోసి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని గుండ్లగడ్డలో తాతయ్య-నానమ్మ శంకర-రేణుక, అత్తమ్మ-మామయ్య జ్యోతి-శ్రీనివాస్‌లు విగ్నేష్‌పటేల్, పార్వతీపటేల్‌కు భోగిపండ్లను పోసి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భోగిపండుగ సందర్భంగా పిల్లలకు భోగి పీడపోయి మంచి జరగాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తారని, ఈసంప్రదాయం వెనుక ఆరోగ్యకరమైన కారణాలు కూడా ఉన్నాయని తెలిపారు. భోగిరోజు సాయంత్రం ఐదుసంవత్సరాల లోపు పిల్లలకు భోగిపండ్లు పోస్తారని, ఐదేళ్లలోపు పిల్లలకు బాల అరిష్టాలు, దిష్టి తొలగిపోయి ఆరోగ్యంగా ఉండాలని కోరుకుని రేగుపండ్లను పోస్తారన్నారు. ఈసందర్భంగా భోగిపండుగ విశిష్టతను తెలియచేశారు.

# విశ్వనాథపురం గ్రామశాఖ ఇన్‌చార్జిగా కంజెర్ల యాదగిరి

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి14 (ప్రభాతవార్త) : మండలంలోని విశ్వనాథపురం బీఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ ఇన్‌చార్జిగా కంజెర్ల యాదగిరి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను యాదగిరి మర్యాదపూర్వకంగా కలిసి భోగిపండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా యాదగిరి మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషిచేస్తానన్నారు. తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే రాజయ్యకు తన నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి యాదగిరి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యుడు గొంగెళ్ల పరుశరాములు, యూత్ ప్రధాన కార్యదర్శి కంజెర్ల అశోక్, సంయుక్త కార్యదర్శి మెలుగూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదాదేవి కళ్యాణం

**-ఎన్ఆర్ఐ దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం**



కాటారం, జనవరి 14, ప్రభాతవార్త

ధనుర్మాసంలో భాగంగా శనివారం కాటారం మండలంలోని బొప్పారం గ్రామంలో కీ.శే. ఊర కమల-మనోహర్ రావు దంపతుల కుటుంబీకులు నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో గోదాదేవి రంగనాయకుల కళ్యాణం అంగరంగ వైభంగా జరిగింది. పుర ప్రముఖులు ఊర సాసన్ కిషోర్ బాబు దంపతులు, కూతురు శరణ్య, వారి సహోదరులు ఊర నందగోపాల్ బాబులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గోదాదేవి కళ్యాణం కమనీయం అన్న చందంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముత్త్వైదువలు నోము నిర్వహించారు. అనంతరం ప్రవాస భారతీయులు ఊర శశాంక్ బాబు జన్మదినం సందర్భంగా ఊర సాసన్ కిషోర్ బాబులు అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఊర వెంకటేశ్వర రావు, చిదినేపల్లి సర్పంచ్ అంతర్గాం రాజమౌళి, ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, కాటారం వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, పోలినేని చంద్రశేఖర రావు, రాజు, నర్సింగరావు, శ్రీనివాసరావు, శ్రీను, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## కాటారం వార్త

## లక్ష్మీదేవి బోనాల జాతరను జయప్రదం చేయండి

**-తాడిచర్ల ముదిరాజ్ సంఘం నాయకులు**

మల్హర్‌రావు, జనవరి 14, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్లలో ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవమైన లక్ష్మీదేవి బోనాలు, పట్నాల జాతరను మండల ప్రజలు, నాయకులు ఈవేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘ నాయకులు కోరారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినం సందర్భంగా అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ముదిరాజ్ సంఘం నాయకులు ఆకుల రాజయ్య, గోస్కుల సమ్మయ్య, ఆకుల నారాయణ, బోనగిరి శంకర్, కారుపాకల మొగిలి, ముద్రవేని కిష్టయ్య, చొప్పరి రాజు, వార్డు సభ్యులు కుంట సదానందం, బోనగిరి ఓదేలు, ఆకుల సదానందం తదితరులు ఉన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా సడువలికే అవకాశాలు..!

మహాముత్తారం, జనవరి 14, ప్రభాతవార్త



మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేస్తున్న పక్కల సడువలి అధ్యక్ష పదవి కాలం 5సంవత్సరాలు పూర్తికానీ నేపథ్యంలో సడువలికే ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అండదండలు మెండుగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇటీవల రాష్ట్ర బాధ్యులు మండల కమిటీలను రద్దు చేసి 5సంవత్సరాలు పూర్తయిన స్థానంలో నూతన అధ్యక్షులను ఎన్నుకోవాలని ప్రకటించడంతో కాగా సడువలి పదవి కాలం మూడు సంవత్సరాలు మాత్రమే పూర్తయినట్లు పేర్కొన్నారు. దీంతో తిరిగి యాధావిధిగా పక్కడ సడువలినే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కొనసాగించే అవకాశాలు లేకపోలేదు. దీంతో మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి రేసులో ఉన్న వారు మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా శ్రీధర్‌బాబు నిర్ణయానికే కాంగ్రెస్ నాయకులు కట్టుబడి ఉంటామని తెలిపినట్లు సమాచారం.

## గుంటూరుపల్లిలో అలరించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**-హాజరుకానున్న హాస్యనటులు, సినీ గేయ రచయితలు, నేతలు**

చిట్యాల, జనవరి 14, ప్రభాతవార్త

మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ పువ్వాటి రాణి-వెంకటేశ్వర్లు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలకు హాస్యనటుడు రచ్చ రవి, సినీ గేయ రచయిత, నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్, సింగర్ అశ్విని, వి6 సుజాత, ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మన ఊరు మనబడి ప్రోగ్రాం సృష్టికర్త, తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. వివిధ మండలాల కళాకారులు, కోలాట నృత్య కళాకారులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని సర్పంచ్ కోరారు.



## ఘనంగా భోగి వేడుకలు...

**-ఆకట్టుకున్న మహిళల రంగవల్లులు**

మహాముత్తారం, జనవరి 14, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలో శనివారం భోగి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పాత వస్తువులను భోగి మంటలలో పారద్రోలి భోగి మంటలను కాగారు. ఉదయంనే రేగిపండ్లతో స్నానాలను ఆచరించి భక్తిశ్రద్ధలతో దేవాలయాలకు వెళ్లి దర్శించుకున్నారు. వేకువ జామునే తమ ఇండ్ల ముందర రంగురంగులతో ముగ్గులు వేసి మహిళలు చూపరులను ఆకట్టుకున్నారు. ప్రకృతిలో వచ్చే మార్పులతోనే సంస్కృతి సంప్రాదాయాలను పూర్వం నుండి కొనసాగించడం జరుగుతుందని పలువురు అభిప్రయాపడ్డారు. కాగా పండగ వాతావరణంతో పల్లెలన్నీ కుటుంబ సభ్యులు, బంధుగణంతో కిటకిటలాడింది. దీంతో పల్లెలో పండగ వాతావరణం నెలకొంది.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**-చిట్యాల జెడ్పీటీసీ గొర్రె సాగర్**

చిట్యాల, జనవరి 14, ప్రభాతవార్త



క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. మండలంలోని జడల్‌పేట గ్రామంలో నల్ల సిమ్మారెడ్డి స్మారకార్థం నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. క్రికెట్ పోటీలకు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. ఆయన వెంట సర్పంచ్ కామెడీ రత్నాకర్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ గంగాధరి స్వప్న రాజు, నాయకులు నల్ల దేవేందర్ రెడ్డి, క్రీడాకారులు ఉన్నారు.

## మానవ సేవ మాధవ సేవ

రేగొండ, జనవరి 14, ప్రభాతవార్త

మానవ సేవే మాధవ సేవా అని డాక్టర్ లింగంపల్లి రాకేష్(ఎండి) అన్నారు. శనివారం కోటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సాయి రతన్ సన్నీవారి ఆధ్వర్యంలో బ్లూ క్రాస్ సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. సుమారు 150మంది హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మాదాడి అనిత-కర్ణాకర్ రెడ్డి, సర్పంచ్ పబ్బ శ్రీనివాస్ గౌడ్, ఆలయ ధర్మకర్తలు రాహూల్, నర్సింగరావు, మధూకర్, సతీష్, సన్నీ అన్న యువసేన సభ్యులు గుండెకారి గణేష్, రవికాంత్, కర్ణాకర్, సురేష్, అర్జున్, నరేందర్, ఓంకార్ తదితరలు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ నిర్మాణానికి భూమి పూజ

కాటారం, జనవరి 14, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్‌పల్లి ప్రధాన రహదారిపై ప్రజల సౌకర్యార్థం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియోజకవర్గ అభివృద్ధి ప్రత్యేక నిధుల నుండి రూ.2లక్షలతో బస్ షెల్టర్ నిర్మాణానికి శనివారం కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య భూమి పూజ నిర్వహించారు. ఎన్నో ఏండ్ల తరబడి సబ్‌స్టేషన్‌పల్లిలో బస్సుస్టాప్ లేక అనేకమంది ఇబ్బందులు పడుతన్న తరుణంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు స్పందించి బస్‌షెల్టర్ నిర్మాణం కోసం కృషి చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి సమ్మయ్యతో పాటు డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, చిదినేపల్లి ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, మాచర్ల రాజు, కొట్టె జనార్ధన్, ఎస్సీ సెల్ మండల నాయకులు దుర్గం రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# కోటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణం

**-అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తజనం**

**-సిరికొండ దంపతులచే అన్నదాన కార్యక్రమం**



*రేగొండ, జనవరి 14, (ప్రభాతవార్త)*

భోగి, మకర సంక్రాంతి సందర్భంగా ఆలయంలో గోదాదేవి సేవలు శనివారం ఉ:ప్రబంధ అధ్యయం తదుపరి పరమపదోత్సవం, అర్చనలు, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి మొక్కుబడి సేవలు, వాహన పూజలు జరిగినట్లు తెలిపారు. నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో గూడపల్లె గ్రామానికి చెందిన సిరికొండ మంజుల-రామారావు వారి కుటుంబంచే మహ అన్నదాన కార్యక్రమంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో, ఈఓ బిల్ల శ్రీనివాస్, ఆలయ చైర్మన్ మాదాడి అనిత-కరుణాకర్ రెడ్డి, ధర్మకర్తలు గైని కుమారస్వామి, మోతే రాజేశ్వర్ రావు, నిమ్మల భుజంగరావు, సర్పంచ్ పబ్బ శ్రీనివాస్ గౌడ్, ఎంపిటీసీ ఎర్రబెల్లి రవీందర్ రావు, పబ్బ ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణం



*భూపాలపల్లి, జనవరి 14, (ప్రభాతవార్త)*

భూపాలపల్లి పట్టణంలోని సుభాస్‌కాలనీ శ్రీ కోదండ రామాలయంలో శ్రీ గోదాదేవి రంగనాథుల కళ్యాణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, జిఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రటరి, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు గండ్ర గౌతంరెడ్డి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. మంజూర్‌నగర్ వద్ద నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వాములు కావాలని కోరారు. గోదాదేవి రంగనాథుల కళ్యాణం అనంతరం హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# క్రీడల్లో యువత రాణించాలి

**-కానిస్టేబుల్ బోడ నర్మల్ సింగ్**

**-క్రీడాకారులకు దుస్తుల అందజేత**

*మహాముత్తారం, జనవరి 14, (ప్రభాతవార్త)*

యువత పెడదారిన పడకుండా క్రీడలను అలవాటు చేసుకొని రాణించాలని కానిస్టేబుల్ బోడ నర్మల్ సింగ్ అన్నారు. శనివారం మండలంలోని పెగడపల్లిలో క్రికెట్ క్రీడాకారులకు 15టీషర్ట్స్ అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృఢత్వానికి ఉపయోపడుతాయన్నారు. స్థానిక క్రీడాకారులను ప్రోత్సహించేందుకు దుస్తులు ఎంతో అవసరమని అన్నారు. క్రీడలతో స్నేహభావం పెరగడంతో పాటు, యువత పెడదారిన పడకుండా క్రీడలను అలవాటు చేసుకొని రాణించాలని, తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

# క్రీడల్లో యువత రాణించాలి

**-కానిస్టేబుల్ బోడ నర్మల్ సింగ్**

**-క్రీడాకారులకు దుస్తుల అందజేత**

*మహాముత్తారం, జనవరి 14, (ప్రభాతవార్త)*



యువత పెడదారిన పడకుండా క్రీడలను అలవాటు చేసుకొని రాణించాలని కానిస్టేబుల్ బోడ నర్మల్ సింగ్ అన్నారు. శనివారం మండలంలోని పెగడపల్లిలో క్రికెట్ క్రీడాకారులకు 15టీషర్ట్స్ అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృఢత్వానికి ఉపయోపడుతాయన్నారు. స్థానిక క్రీడాకారులను ప్రోత్సహించేందుకు దుస్తులు ఎంతో అవసరమని అన్నారు. క్రీడలతో స్నేహభావం పెరగడంతో పాటు, యువత పెడదారిన పడకుండా క్రీడలను అలవాటు చేసుకొని రాణించాలని, తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

# సీపీఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

*భూపాలపల్లి, జనవరి 14, (ప్రభాతవార్త)*



భూపాల పల్లి ఏరియాలోని 8 ఇంక్లయిన్ కాలనీలో సంక్రాంతి పర్వదినంను పురస్కరించుకొని సీపీఐ అనుబంధ సంఘాలు ఏఐటి యుసి, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఏఐటియుసి డిప్యూటి జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్‌కుమార్, కొరిమి సుగుణ, మాతంగి రాంచందర్, సొత్కు ప్రవీణ్‌కుమార్, నారాయణ, ఉమామహేశ్వర్‌రావు, తాల్ల పోషం, రమేష్, స్వేత, సదయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహ సంబంధాలకు దోహదం

*నల్లబెల్లి, జనవరి 14, (ప్రభాతవార్త)*



క్రీడలు ఆరోగ్యంతో పాటు స్నేహ సంబంధాలకు దోహదపడుతాయని నల్లబెల్లి సర్పంచ్ నానబోయిన రాజారాం ఎంపిటిసి జన్ను జయరావు ఆర్యవైశ్య మహా సభ జిల్లా అధ్యక్షుడు గందె శ్రీనివాస్, పేర్కొన్నారు. మండల కేంద్రంలోని భోగి, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని యువజ్యోతి యూత్ క్లబ్ గౌరవ అధ్యక్షులు దామ సాంబయ్య ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ప్రారంభించిన సర్పంచ్ ఎంపిటిసి మాట్లాడుతూ క్రీడలతో ఆరోగ్యవంతమైన జీవనం స్నేహసంబంధాలు పెంపొందడానికి నిరంతరం దోహదపడుతాయని యువత క్రీడల్లో రాణించడంతో పాటు గెలుపు ఓటములను పోరాట ప్రతిమగా ఆనందంగా ఊహించుకోవాలన్నారు. పిడి పోతుల ప్రవీణ్, గ్రామాభివృద్ధి కమిటి చైర్మన్ నాగవెల్లి శ్రీనివాస్, ఉపసర్పంచ్ లలిత నాగేశ్వర్‌రావు, వర్తక సంఘం బాధ్యులు, నీల శ్రీనివాస్‌గుప్తా, ఉపాధ్యా యుదు యాకుబ్‌రెడ్డి, వివిధ గ్రామాల క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణిస్తూ యువత ఆదర్శంగా నిలవాలి

*చెన్నారావుపేట, జనవరి 14, (ప్రభాతవార్త)*



చెడు వ్యసనాలకు దూరంగా ఉండి యువత క్రీడల్లో రాణిస్తూ ఆదర్శంగా నిలవాలని హన్మకొండ డీపీవో వనం జగదీశ్వర్, చెన్నారావుపేట ఎస్ఐ తోట మహేందర్‌లు అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహించిన డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలు శనివారం ఘనంగా ముగిసాయి. ముగింపు వేడుకల్లో పాల్గొన్న వారు మాట్లాడుతూ క్రీడలు యువకుల్లో ఆత్మ స్థయిర్యాన్ని నింపుతాయన్నారు. చదువులతో పాటే విద్యార్థులకు, యువకులకు క్రీడలు ఎంతో అవసరం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారన్నారు. ప్రతి వ్యక్తి ఎంతో విలువైన వారే అన్నారు. క్రీడలు, శరీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుడు చింతకింది శివకృష్ణ, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, బీఆర్ఎస్ నీయకుడు వెంకటరాములు, ఏనుగుతల నరేష్, పులి రాజ్‌కుమార్, బూర్గుల వేణు, గుల్లపల్లి స్వామి, సతీష్, అశోక్, పల్లకొండ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంగవల్లి పోటీలు

*నల్లబెల్లి, జనవరి 14, (ప్రభాతవార్త)*

మండల కేంద్రంలోని యువ జ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో రంగ వల్లి పోటీలను శనివారం భోగి పండుగను పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అన్ని వాడలలో వాకిళ్లలో వేసిన సంక్రాంతి రంగవల్లులను న్యాయ నిర్ణేతలు పరిశీలించి విజేతలను ప్రకటించారు. వీరిలో యూత్ క్లబ్ గౌరవ అధ్యక్షులు దామ సాంబయ్య, ఉపాధ్యాయులు యాకుబ్‌రెడ్డి, ఉడుత రాజేందర్ తదితరులు ఉన్నారు.

# కాసింపల్లిలో క్రికెట్ పోటీలు ప్రారంభం

*భూపాలపల్లిరూరల్, జనవరి 14, (ప్రభాతవార్త)*

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని కాసింపల్లి గ్రామంలో టిఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు శనివారం ప్రారంభించారు. కాసింపల్లి గ్రామంలో బిఆర్ఎస్ యూత్ జనరల్ సెక్రటరి పోలవేని మహేందర్, యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలను కొత్తహరిబాబు, పీఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, కౌన్సిలర్ మంగళపల్లి తిరుపతి, జిల్లా నాయకులు తాటి అశోక్, 12వ వార్డు అధ్యక్షుడు మేనం రాజేందర్, బొంతల సతీష్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పోలవేని అశోక్, అర్బన్ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, ఉపాధ్యక్షుడు సామల హరీష్, 13వ వార్డు అధ్యక్షుడు కట్ట రాజేష్, సోమారపు రవితేజ, జోరు రాజుకుమార్, సంగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా భోగి వేడుకలు

### - పట్టణాల నుండి పల్లె బాట పట్టిన జనం - ఏ ఇంటిలో చూసిన పండుగ వాతావరణమే- పల్లెల్లో గంగిరెద్దుల సందడి

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త: ప్రతి ఏటా జనవరి మాసంలో వచ్చే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చిన్న పెద్ద తేడా లేకుండా కుటుంబ సభ్యులంతా ఒక చోట చేరి పిండి వంటలు చేసుకొని బంధుమిత్రులను ఇంటికి పిలుచుకొని మూడురోజుల పాటు





ఆనందాన్ని గడుపుతారు. అంతేకాకుండా సంక్రాంతి పండుగ వారం రోజుల ముందే ఎక్కడెక్కడో స్థిరపడ్డ ప్రజలు పండుగను పురస్కరించుకొని పట్టణాల నుండి సొంత గ్రామాలకు వెళుతుంటారు. ఈ క్రమంలోనే జనం లేక విలవిలపోయిన పల్లెలన్నీ ఒక్కసారిగా సొంత గ్రామాలకు రావడంతో ఏ ఇంటిలో చూసిన పండుగ వాతావరణం ఏర్పడింది. అయితే పట్టణాలు జనం లేక రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారిపోయాయి. శనివారం జరిగిన భోగి వేడుకలను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాలలోని గ్రామాలలో వైభవంగా పండుగను



జరుపుకున్నారు. అర్ధరాత్రి భోగి మంటలు వెలిగించి దానిలో గతంలో చేసిన పాపాలన్నీ పోవాలంటూ దేవున్ని వేడుకొని ఇప్పటినుండి ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటారు.



గ్రామీణ ప్రాంతంలో గంగిరెద్దులు ఇంటి గుమ్మం ముందుకు రావడంతో కుటుంబ సభ్యులలో పెద్దవారు వారికి తోచినంత సహాయం అందిస్తూ బసవన్నను పూజించి మొక్కులు తీర్చుకుంటారు. ప్రతి ఇంట్లో సంక్రాంతి పర్వదినం సందర్భంగా వివిధ రకాల పిండి వంటలతో పాటు సంక్రాంతి పండుగ రోజు ఇల్లంతా శుద్ధి చేసి ఇంటి గుమ్మానికి మామిడాకులతో పచ్చని తోరణాలు ఏర్పాటుచేసి లక్ష్మీదేవికి పూజలు చేస్తారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## వైభవంగా గోదాదేవి కళ్యాణం



మహబూబాబాద్, జనవరి 14, ప్రభాతవార్త: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రామ మందిరంలో గోదాదేవి కళ్యాణ మహోత్సవ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సతీమణి డా॥ సీతామహాలక్ష్మితో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను ఆలయ అర్చకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, బిఆర్ఎస్ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలివ్వాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 14, ప్రభాతవార్త: అనేక సంవత్సరాలుగా గిరిజన, ఇతర వర్గాల రైతులు పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంటే ఆ పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టడం సరికాదని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఎస్‌కె. తాజ్ పాషా శనివారం ఒక ప్రకటన ద్వారా తీవ్రంగా ఖండించారు. నవంబర్ నెలలో పోడు సాగుదారుల నుండి దరఖాస్తులు తీసుకొని సుమారు 14 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చూపలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోడు సమస్యలను పరిష్కరించి పట్టాలు ఇవ్వాలని డిమాండు చేశారు.

## ప్రతి ఒక్కరిలో పోటీతత్వం ఉండాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 14, ప్రభాతవార్త: సమాజంలో ప్రతి ఒక్కరికి పోటీ తత్వం ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలమని నాయకులు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో 24వ వార్డులో వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న సహకారంతో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మార్నేని కిరణ్ కుమార్, పిట్టల గోపాల్, బాదరబోయిన యాకయ్య, అజయ్, కార్తీక్, ఇందిరా రెడ్డి, రాజు, సత్యనారాయణ, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, నాగన్న, వినీత్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలు



మరిపెడ, జనవరి 14, ప్రభాతవార్త: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం భోగి పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. మున్సిపాలిటీ కేంద్రంతో పాటు మండలంలోని 44 గ్రామ పంచాయితీల ప్రజలు తెల్లవారుజామున భోగి మంటలు వేసి అభ్యంగన స్నాం చేశారు. ఈ సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని గ్రామాలతో పాటు గిరిజన తండాలతో సందడి నెలకొంది. ఇళ్లముందు రంగవళ్లులు, గంగిరెద్దుల విన్యాసాలతో ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాంప్రదాయ బద్ధంగా గ్రామాలలో ముగ్గుల పోటీలు, యువతీ యువకులు, చిన్నారులు గాలిపటాలు ఎగురవేస్తూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా బస్టాండుతో పాటు, రైల్వే స్టేషన్ వద్ద ప్రజలు కిటకిటలాడాయి. అదేవిధంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కేంద్రంలో ఉదయం భోగి మంటలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి రవి, వార్డు కౌన్సిలర్లు రేఖ, లలిత వెంకటేశ్వర్లు, ప్రగతి, శ్రీపాల్ రెడ్డి, వాసవి క్లబ్ అధినేత బోనగిరి సురేష్, భరత్, శ్రీనివాస్, భాస్కర్, కృష్ణ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతుకు శాపంగా మారిన మిర్చి సాగు

కురవి, జనవరి 14, ప్రభాతవార్త:



కొంతమంది భూమి లేని రైతులు ఇతర రైతుల వద్ద భూములను కౌలుకు తీసుకొని వరి సాగుతో పాటు మిర్చి ఇతర పంటలను సాగుచేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే కొంతమంది కౌలు రైతులు మిర్చి తోట సాగుచేసి అధిక దిగుబడి రావాలని అధికారుల సూచనలు, ఇతర రైతుల ఆలోచనల ప్రకారం మిర్చి తోటకు పలు రకాల నాసిరకమైన రసాయనిక మందులు వాడడం వలన కనీసం మిర్చి తోటకు పూత కూడా రాకపోవడంతో భూమి ఇచ్చిన రైతుకు, పంటకు తెచ్చిన పెట్టుబడి కూడా రాక అనేకమంది కౌలు రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడ్డ సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈ క్రమంలోనే మండలంలోనే బలపాల గ్రామానికి చెందిన పిట్టల వెంకన్న అనే కౌలు రైతు మరో రైతు వద్ద భూమి కౌలుకు తీసుకొని మిర్చి తోటను సాగుచేయడంతో పంట చేతికి రాక తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలా అని మిర్చి తోటను చూస్తూ లబోదిబోమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మార్కెట్‌లోకి నాసిరకమైన మందులు, విత్తనాలు రాకుండా అడ్డుకట్ట వేసి ప్రభుత్వం ద్వారా నష్టపోయిన కౌలు రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# క్రీడా మైదానాలకు చెరువు శిఖం భూములు

### - వర్షాలు వస్తే అంతే సంగతులు - అధికారుల నిర్లక్ష్యం క్రీడాకారులకు శాపం

దంతాలపల్లి, జనవరి 14, ప్రభాతవార్త: గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రభుత్వం క్రీడాకారుల సంక్షేమం కోసం ప్రతి ప్రాంతంలో క్రీడా మైదానాలు ఏర్పాటుచేసి క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో గత సంవత్సర కాలం నుండి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని క్రీడాకారులకు అనువుగా ఉండే క్రీడా మైదానాలను ఏర్పాటుచేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ అందుకు భిన్నంగా ప్రభుత్వాధి కారులు వ్యవహరిస్తూ కొన్ని గ్రామాలలో క్రీడా మైదానాలను క్రీడాకారులకు ఉపయోగం లేకుండా ఉన్న స్థలాలను ఇచ్చారు. దీనిలో భాగంగా దంతాలపల్లి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో క్రీడా మైదానాలు కేటాయించిన



స్థలాలను అధికారులు చెరువు శిఖం భూములలో ఏర్పాటుచేశారు. దీంతో వర్షాకాలంలో చెరువులు పూర్తి స్థాయిలో నిండిపోతే క్రీడా మైదానాలకు కేటాయించిన స్థలాలు క్రీడాకారులకు పనికి రాకుండా పోవడమే కాకుండా వారికి శాపంగా మారక తప్పదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు తూతూ మంత్రంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించకుండాభవిష్యత్తు తరాలకు ఉపయోగ పడే విధంగా క్రీడా మైదానాలు ఉండాలంటే క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా ఉండే అనువైన స్థలంలో క్రీడామైదానాలు ఏర్పాటుచేస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.

# మంత్రి హరీష్‌రావుకు గజమాలతో సన్మానం

ఇల్లెందు, ప్రభాతవార్త : ు నియోజకవర్గానికి తొలిసారిగా వచ్చిన రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖామంత్రి తన్నీరు హరీష్‌రావును బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరిప్రియ యువ సైనికులు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఇల్లెదు పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి గిన్నారపు రాజేష్ ఆధ్వర్యంలో ఈ సత్కారం జరిగింది. కార్యక్రమంలో ఎంటెక్ మహేందర్, నీలం రాజశేఖర్, సనా రాజేష్, పాలదుగు రాజశేఖర్, సత్తాల



హరికృష్ణ, మహేష్, శ్రీరామ్, నెమలి నిఖిల్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోదాదేవి, రంగనాధస్వామి కళ్యాణం

**నెల్లికుదురు, జనవరి 14, ప్రభాతవార్త:** మండలంలోని మదనతుర్తిలోని కోదండ రామస్వామి ఆలయంలో ప్రతి ఏటా ధనుర్మాస ఉత్సవాల్లో శనివారం గోదాదేవి సమేత రంగనాధ స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నర్సింహాచార్యులు వేదమంత్రోచ్ఛరణాల నడుమ ఈ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రజలు కొబ్బరికాయలు, పూలు, పండ్లు స్వామివారికి నైవేద్యంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంపతులు కొ మ్ము పావని, అనిల్ యాదవ్, మాజీ స ర్పంచ్ వలబోజు రాజా సులోచన వెంకటేశ్వర్లు, ధర్మ కర్తలు కేశరాజు జగనోన్మన్ రావు దంపతులు, ఎర్రంశెట్టి పద్మ సీ తారాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో గోదా రంగనాథ కళ్యాణం



**కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :** కాగజ్‌నగర్ పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి శివపంచాయతన క్షేత్రంలో శనివారం ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి రంగనాయకుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతీ సంవత్సరం ఆలయంలో స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించినట్లు ఆయల కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశానికి దిశా దశ నిర్ధేశం చేయడానికే ఖమ్మం సభ

**- మాజీ జెడ్పీ ఛైర్మన్ సాంబారి సమ్మారావు**



**నెల్లికుదురు, జనవరి 14, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 18న ఖమ్మంలో తలపెట్టిన బిఆర్ఎస్ మొట్టమొదటి బహిరంగ సభ దేశానికి దిశా దశ నిర్ధేశం చేయటానికేనని మాజీ జెడ్పీ ఛైర్మన్ సాంబారి సమ్మారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకట్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడులతో భయభ్రాంతులకు గురి చేస్తున్న బిజెపి పతనం ఖాయమన్నారు. ఖమ్మంలో నిర్వహించే సభకు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు సిపిఐ, సిపిఎం అగ్రనేతలు హాజరవుతున్నారని, వారందరితో కలిసి సిఎం కేసిఆర్ భవిష్యత్ కార్యా చరణను ప్రకటించ నున్నట్లు తెలిపారు. మండలం నుండి 70 బస్సులలో 8 వేల మందిని తరలించ నున్నట్లు తెలిపారు. ఖమ్మంలో జరిగే ఈ సభకు పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్య కర్తలు అధిక సంఖ్య లో హాజరై విజయ వంతం చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపీపి ఎర్రబెల్లి మాధవి, జెడ్పీటీసి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ యాదగిరి రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ గుండా వెంకన్న, కాసం వెంకటేశ్వర్ రెడ్డి, వెన్నకుల శ్రీనివాస్, రెహమాన్, ఆకుల జగ్గయ్య, పులి రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరె సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**



కుమ్రం భీం జిల్లా ఆసిఫాబాద్‌లోని ఛత్రపతి శివాజి భవన్‌లో ఆరె సంక్షేమ సంఘం 2023 నూతన క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షుడు బొట్టుపల్లి జయరాం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు దాస్ పల్లి దాదారాంలు శనివారం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు కోలే బిక్కాజి డివిజన్ అధ్యక్షుడు బోర్కుటే తిరుపతి డివిజన్ ఉపాధ్యాక్షుడు బొట్టుపల్లి అన్నారావు, ప్రధాన కార్యదర్శి నాగపురి మారుతి, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు గెడేకార్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## శివమల్లన్న జాతర బహిరంగ వేలం

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :** కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న దేవాలయంలో ఫిబ్రవరి 18వ తేదీన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మూడు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి జాతర బహిరంగ వేలంను ఈనెల 17వ తేది మంగళవారం నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వహణాధికారి వేణుగోపాల్ గుప్తా శనివారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. టెంకాయలు, ప్రసాదాముల విక్రయము, తై-బజార్ నిర్వహణ, పాలు పత్రి విక్రయము, కొబ్బరి ముక్కలు ప్రోగుచేసుకొనుటకు, వాహనముల పార్కింగ్ నిర్వహణ, బియ్యం, బెల్లంకు బహిరంగ వేలంను దేవాదాయ ధర్మాదాయ అధికారుల సమక్షంలో శివమల్లన్న దేవాలయం నందు మధ్యాహ్నం 2 గంటల నుండి దశల వారిగా నిర్వహించడం జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొనే వారు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, చిరునామా ధృవీకరణ పత్రం (ఆధార్/రేషన్‌కార్డు), బ్యాంకు అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్ ప్రతులు సమర్పించాల్సి ఉంటుందని వేలం పాటకు ముందుగా రూ. 20 వేలు డిపాజిట్ రూపంలో నగుదు చెల్లించవల్సి ఉంటుందని వేలంకు సంబందించిన షరతులు ముందుగానే తెలియజేయడం జరుగుతుందన్నారు. మిగతా వివరాలకు సెల్ నెం. 9866517353, 961807962కు సంప్రదించాలని తెలిపారు.

## జై భీమ్ గ్రూప్స్-స్మార్ట్ టీమ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**బెల్లంపల్లి, ప్రభాతవార్త:**



ఇటీవల పక్షవాతానికి గురైన రంగపేట(బెల్లంపల్లి) గ్రామానికి చెందిన నాగుల నారాయణ (వృత్తి: ఆటో డ్రైవర్) జైభీమ్ గ్రూప్స్-స్మార్ట్స్ టీమ్ ఆధ్వర్యంలో శనివారం రోజున ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఒకవైపు పక్షవాతం వలన తీవ్ర ఆనారోగ్య సమస్యలతో, మరోవైపు ఉపాధి కోల్పోయి ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న నాగుల నారాయణ కుటుంబానికి జైభీమ్ గ్రూప్స్-స్మారస్ట టీమ్ తరుపున 15వేల రూపాయాలు, వేల్పుల నరేష్ తరుపున 5వేల రూపాయాలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి అడ్వకేట్ మాదరి రాకేష్ మాట్లాడుతూ నాగుల నారాయణ బాగోగులు చూసుకోవడానికి, కాలేజ్‌కి వెళ్ళడానికి ప్రయాణ ఖర్చులు లేని కారణాలతో చదువు మధ్యలో ఆపేసి ఇంటి వద్దనే ఉంటున్న నారాయణ ఇద్దరి కూతుర్లకు భరోసా కల్పిస్తూ వారికి వెంటనే ఒక సైకిల్ డొనేట్ చేస్తున్నానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జూపాక చంద్రశేఖర్, బోగె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్

**రామకృష్ణాపూర్, ప్రభాతవార్త:** రామకృష్ణాపూర్‌లోని ఠాగూర్ స్టేడియంలో శనివారం జిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మందమర్రి మండల స్థాయి జూనియర్స్, సబ్ జూనియర్స్‌తో కబడ్డీ టోర్నమెంట్ హనుమన్ స్పోర్ట్స్ క్లబ్ సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో మొత్తం 15 టీమ్స్ పాల్గొన్నారు. జూనియర్స్, సబ్ జూనియర్స్ విభాగాలలో గెలుపొందిన మొదటి రెండు జట్లకు నగదు బహుమతితో పాటు షీల్డ్స్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రమేష్ బాబు గాండ్ల సమ్మయ్య, గోపతి రాజయ్య, రఘునాథ రెడ్డి, మహంకాళి శ్రీనివాస్, పల్లె రాజు, బూడిగే శ్రీనివాస్, పొన్నాల సాగర్, నూనె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చైనామాంజాలను వినియోగిస్తే చర్యలు తప్పవు

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :** సంక్రాంతి పండగను పురస్కరించుకొని గాలిపటాలను ఎగిరవేసే వారు చైనా మాంజాలను వినియోగించకూడదని ఆసిఫాబాద్ సిఐ రాణాప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా చైనా మాంజాలను వినియోగించినట్లయితే అట్టి వ్యక్తిల పైన తీవ్రమైన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో పట్టణ ప్రజలు దీనిని గమనించాలని కోరారు. అదే విధంగా ఇతర ఊర్లకు వెళ్లేవారు ఇంట్లో విలువైన వస్తువులను జాగ్రత్తగా పెట్టుకోవాలని తెలిపారు. ఒకవేళ ఊర్లకు వెళ్తే సమీప పోలీస్‌స్టేషన్‌లో పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

## ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :** కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ బలగల గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకుట్టుకున్నాయి. సంక్రాంతి పండుగను



పురస్కరించుకుని శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు, యువతులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గులను వేశారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ హరీష్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ గెలుపొందిన వారితో పాటు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాడి దీపక్, నూనె సంపత్‌కుమార్, రావుల నరేష్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నాక్ మీటింగ్‌కు విద్యార్థులు హాజరుకావాలి

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి కాగజ్‌నగర్ ఎస్‌కెఈ డిగ్రీ కళాశాల స్టడి సెంటర్‌లో డిగ్రీ అడ్మిషన్‌లు పొందిన 1,2,3వ సంవత్సరం రెగ్యూలర్, పూర్వ విద్యార్థులు ఈనెల 17న జరిగే నాక్ మీటింగ్‌కు హాజరు కావాలని స్టడి సెంటర్ కోఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి అధికారుల ఆదేశానుసారం మధ్యాహ్నం 2 గంటలకు జరిగే మీటింగ్‌కు విద్యార్థులు తప్పక హాజరు కావాలని సూచించారు. ఇతర వివరాలకు సెల్ నెం. 9866398678ను సంప్రదించాలన్నారు.

# వైభవంగా శ్రీగోదా రంగనాథస్వామి కళ్యాణం

గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త
పవిత్ర ధనుర్మాస వ్రతం ముగింపు సందర్భంగా స్థానిక శ్రీలక్ష్మీ నారాయణస్వామి దేవాలయంలో శ్రీగోదారంగనాథుల కళ్యాణ మహోత్సవ వేడుకను శనివారం భక్తుల గోవిందనామ స్మరణ మధ్య ఘనంగా నిర్వహించారు. గత నెల 16న ధనుర్మాస ప్రవేశం జరగగా ఆరోజు నుండి భక్తులు 30 రోజుల పాటు తిరుప్పావయ్ పాశురాలను పఠించి గోదాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందుకు అనుగుణంగా ఆలయంలో కూడా ఈ నెల రోజులు పాశురాల పఠనం చేపట్టారు. కాగా మకర సంక్రాంతి భోగి వేడుకతో పాటు అమ్మ వారి కళ్యాణ వేడుక కూడా శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని నాయకపల్లి గ్రామానికి చెందిన అర్చకులు ధనుంజయా చార్యులు ఈ కళ్యాణవేడుక నిర్వ హించగా భక్తులు పాల్గొని ఈ వేడుకలో భాగస్వాములయ్యారు. కార్యక్రమంలో సతీష్‌గౌడ్ తో పాటు ఆలయ కమిటి



# అంగరంగ వైభవంగా శ్రీవెంకటేశ్వరస్వామి గోదాదేవి కళ్యాణం

గార్ల, జనవరి14 ప్రభాతవార్త:
ధనుర్మాస వ్రతమహోత్సవాలను పురస్కరించుకొని ప్రతియేటా ఆనవాయితీ లాగానే మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సాయంత్రం శ్రీవెంకటేశ్వరస్వామి గోదాదేవి అమ్మవారికి అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. దనుర్మాస వ్రత మహోత్సవాలలో భాగంగా ఆలయ అర్చకులు రామాయణం రామాచార్యులు నిత్యం స్వామివారికి, అమ్మవారలకు అభిషేకాలు జరిపించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని కళ్యాణ మండపాన్ని రంగురంగుల తీరొక్క పూలతో ఘనంగా అలంకరించి సుందరంగా తీర్చి దిద్దారు. తొలుత అర్చకులు వేధమంత్రోత్సరణలతో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, గజమాలలతో సుందరంగా అలంకరించారు. పర్చూరి కుటుంబరావు కనకమ్మ దంపతులు, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, అనుప్రియ, శ్రావణి, సాయిమణికంఠ, అమ్మవారికి, స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి పీటల మీద కూర్చోనగా, సన్నాయి మేళతాళాలు నడుమ ఆలయం అర్చకులు రామాయణం రామాచార్యులస్వామి, యాదగిరిస్వామి స్వామివారి, వేదమంత్రోత్స రణాలతో అమ్మవారలకు విశ్వేనకపూజ, కంకణదారణ, కన్యాదానం చేసి, కళ్యాణతంతు కమనీయంగా నిర్వహించారు. గోవిందా.. హరిగోవిందా వెంకటరమణ గోవిందా అంటు భక్తుల నామస్మరణాలతో ఆలయం మారుమ్రోగింది. ఈకార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్ దంపతులు, అధిక సంఖ్యలో మహిళా భక్తులు, అనుప్రియ, శ్రావణి, తదితరులు పాల్గొని కళ్యాణాన్ని కమనీయంగా తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# గ్రామాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు



గార్ల, జనవరి14 ప్రభాతవార్త:
సిపిఐ నాయకులు ఎల్లంకి లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం మండల పరిధి రాంపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్రమహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, ఎసైబాణోత్ వెంకన్న, వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నాదెండ్లపద్మ ముఖ్య అతిథులు పాల్గొని ముగ్గుల పోటీలను ప్రారంభించారు. అనంతరం పోటీలలో మొదటిస్థానంలో మునగాల నవ్య, రెండవస్థానంలో రాసూరి శైలజ, మూడవస్థానంలో పసులూరి లోహిత,లకు మిక్సి, రైస్‌కుక్కర్, పప్పుకుక్కర్, పాల్గొన్నవారికి కన్సోలేషన్ బహుమతులను సర్పంచ్ గుగులోత్ తారాబాయి, ఉపసర్పంచ్ నవత,లతో కలిసి వారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. వారు మాట్లాడుతు ముగ్గులు మహిళలకు ఎంతో ఇష్టమని, మానసిక ఆనందంతో పాటు సృజనాత్మకతను పెంచుతాయన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ తారాబాయి, ఉపసర్పంచ్ నవత, సిపిఐమండల కార్యదర్శి జంపాల వెంకన్న, న్యాయనిర్ణేతలు, ప్రముఖులు వజ్రం లలిత, బొల్లఉమ, సింగు రాజ్యం, కోటేశ్వర్రీ, వెంకన్న, నర్సమ్మ, పోలీస్ సిబ్బంది, గుగులోత్ వెంకటేష్, లోకేష్, నగేష్, నాగరాజు, రమేష్, సుధాకర్‌రెడ్డి, వెంకన్న, రవి, మహిళలు, గ్రామస్తులు, తదితరులున్నారు.

# ఆకుట్టుకున్న రేలారే రేలా సంస్కృతిక కార్యక్రమాలు

గార్ల, జనవరి14 ప్రభాతవార్త:
రెడ్‌స్టార్ బ్లడ్‌డోనర్స్ క్లబ్ 3వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని రెడ్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం సమీపంలో రేలారే రేలా సంస్కృతిక కార్యక్రమాల్లో జబర్దస్త్ రాజమౌళి, కళాకారులు కొమిరె వెంకన్న, ముఖ్యులు పాల్గొని బండ వెంకన్న, దప్పుశ్రీను,యుగేందర్, కోటి, భద్ర, టీం ఆధ్వర్యంలో ప్రజలను అలరించాయి. జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, మేజర్ సర్పంచ్ అజ్మీరబన్సిలాల్, ఎస్సై బాణోత్ వెంకన్న ముఖ్యఅతిధులుగా పాల్గొని సంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు కంప్యూటర్, స్మార్ట్‌ఫోన్ మోజులో యువత, ప్రజలు ఎక్కువ కాలంను గడుపుతున్న రోజులు అయినా సరే వాటిని పక్కనపెట్టి కుదురు కూర్చోని నిశితంగా కార్యక్రమాలను తిలకించడానికి అధికసంఖ్యలో పాల్గొని తిలకించడం చెప్పుకోదగిన విషయమని అన్నారు. పల్లెజనపదాలు, నాటకాలు, ప్రదర్శనలు ప్రజలలో మంచిని ప్రేరేపించి



మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని సూచించారు. మంలో రెడ్‌స్టార్ బ్లడ్‌డోనర్స్ క్లబ్ సభ్యులు, వివిధ రాజకీయనాయకులు, ప్రముఖులు, యువత, ప్రజలు, తదితరులున్నారు.

# నేడు జనగామలో హాల్టింగ్‌కానున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌రైలు

జనగామ, జనవరి14 ప్రభాతవార్త :
సంక్రాంతి పర్వదినం నాడు ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్‌గా ప్రారంభించనున్న విశాఖపట్నం నుంచి హైదరాబాద్ మధ్య ఏర్పాటుచేసిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును జనగామ రైల్వేస్టేషన్‌లో ఒక నిముషంపాటు ఆగనున్నట్లు జనగామ రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్ శ్రీహరి తెలిపారు. రైలు ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని మొదటిరోజు నేడు (ఆదివారం) జనగామ రైల్వేస్టేషన్‌లో హాల్టింగ్ కల్పిస్తు నిర్ణయం తీసుకున్నట్లు రైల్వేవర్గాలు వెల్లడించాయన్నారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 15న ఉదయం 10.30గంటలకు సికింద్రాబాద్ నుండి బయలుదేరి 11.30గంటలకు జనగామకు చేరుకోనుందన్నారు. జనగామ రైల్వేస్టేషన్‌లో ఒకనిముషంపాటు హాల్టింగ్ ఉన్నందున ఎంపీ, ఎమ్మెల్యేతోపాటు రైల్వే ఉన్నతాధికారులు జనగామ స్టేషన్‌లో స్వాగతం పలుకనున్నారని తెలిపారు. కాగా, వందేభారత్ రైలు జనగామ రైల్వేస్టేషన్‌లో నేడు హాల్టింగ్ ఉన్నందున దానిని చూసేందుకు గాను ప్రజలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యేందుకు సన్నద్ధమవుతున్నారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# వాసవి ఆధ్వర్యంలో భోగి వేడుక



గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త
సంక్రాంతి సంబురాల్లో భాగంగా గూడూరులో శనివారం భోగి వేడుకలను వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈమేరకు పట్టణ బస్టాండ్ సెంటర్‌లో శనివారం వేకువ జామున్నే భోగి మంటలు వేసి సాంప్రదాయ రీతిలో వేడుక నిర్వహించారు. ఈ సంక్రాంతి అందరికి భోగ భాగ్యాలు కలిగించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత ప్రతినిధులు దేసు రజిత, గంప భారతి, వేంశెట్టి లత, దొడ్డ శ్రీలత, చిదురాల భాగ్యలక్ష్మి, జూలూరు పావని, నంగునూరి అరుణలతో పాటు ఆర్యవైశ్యసంఘం ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా భోగ భాగ్యాల భోగి సంబురాలు



గార్ల, జనవరి14 ప్రభాతవార్త:
కష్టాలను భోగిమంటలలో అహుతై కొత్త ఆశల కిరణాలు ప్రతి ఒక్కరి జీవితాలలో ప్రసరింపజేసే భోగ భాగ్యాలను ఇచ్చే భోగి సంబురాలు శనివారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణాల నుండి సొంత గ్రామాలకు చేరుకొగా ఇండ్లల్లో కొత్తఅళ్ళుళ్ళు, కూతుళ్లతో ఉమ్మడి కుటుంబంలా కళకళలాడాయి. తెల్లవారు జామునే మహిళలు నిద్రలేచి ఇంటి వాకిట్లో రంగు రంగులతో రంగవల్లులు వేసి ముంగిట వేసిన ముగ్గుల్లో గొబ్బెమ్మలు, వరి, సజ్జ, జొన్న, నవధాన్యాలు, రేగిపండ్లు, చిక్కుళ్ళుతో అలంకరించారు. విష్ణుమూర్తికి ప్రీతిపామైన రేగిపండ్లు, ముద్దబంతి పూలతో వేనీళ్ళతో తలంటు స్నానాలు ఆచరించి, కొత్తబట్టలు కట్టుకొని ఇంట్లో, తులసీపూదోటలో ప్రదక్షణలు చేస్తు భక్తిగా పూజాకార్యక్రమాలు ముగించుకొన్నారు. ఇంటి ముంగిటకు దూడూ బసవన్నలు విన్యాసాలు, గంగిరెద్దుల వారు అమ్మ, అయ్య వారలకు దండాలు పెట్టమంటు ప్రదర్శనలతో వాడవాడలు సందడచేశాయి. స్థానిక లక్ష్మీనారాయణ స్వామి, శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాలలో స్వామివారలను దర్శించుకొని పూజలు నిర్వహించి, వైభవంగా నిర్వహించిన గోదారంగనాథుల, వెంకటేశ్వరస్వామి గోదాదేవిల కళ్యాణంలో పాల్గొని తిలకించారు. ఇంట్లో చేసిన పిండివంటకాలతో భోగి పర్వదినాన్ని సంబరంగా జరుపుకున్నారు.

# ఆలయ నిర్మాణానికి రూ.25వేలు విరాళం



బచ్చన్నపేట, జనవరి14 ప్రభాతవార్త :
బండనాగారం గ్రామంలో నూతనంగా నేర్పిస్తున్న శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి కట్కూరు గ్రామానికిచెందిన కామిడి రవీందర్‌రెడ్డి రూ.25వేలు, ముసిని వేణుగోపాల్ రూ.10వేల విరాలు అందించినట్లు బండనాగారం నాయకుడు జిగిరి రాములు తెలిపారు. కట్కూరు గ్రామానికివెందిన కామెడి రవీందర్‌రెడ్డి ముసిని వేణుగోపాల్ చందాలు అందించిన విధంగా ఆలయ నిర్మాణానికి విరాళాలు అందించి సహకరించాలని విజ్ఞప్తిచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఇజ్జగిరి సత్తయ్య, నరేష్, దశరథ,రాజు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాలతోనే ఆరోగ్యం

**గార్ల, జనవరి14 ప్రభాతవార్త:**
గర్భిణీస్త్రీలు సాధారణ ప్రసవాలతోనే భవిష్యత్‌లో బిడ్డ తల్లి ఆరోగ్యంగా ఉంటారని సిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ టి.రాజేష్ సూచించారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పుల్లూరు గ్రామానికి చెందిన అంబటి హారిక అనే గర్భిణీకి వైద్యులు సాధారణ డెలవరి నిర్వహించి పండంటి బిడ్డను ప్రసవించింది. ఈసందర్భంగా వైద్యులు మాట్లాడుతు పుల్లూరు సెంటర్‌లో వైద్యచికిత్సలు పొందుతుండగా ఆసుపత్రిలో సాధరణడెలవరి నిర్వహించడం జరిగిందని పాప, తల్లి సురక్షితంగా ఆరోగ్యంగా ఉన్నారని సూచించారు. కార్పోరేట్ ఆసుపత్రులలో వేలరూపాయలు ఖర్చుచేయక ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకు ప్రాదాన్యతను ఇవ్వాలని కోరారు. సాధారణ ప్రసవాలతోనే ఆరోగ్యంగా ఉంటారని, ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది, తదితరులున్నారు.



## జాడలేని మినీ జాతర పనులు!



**తాడ్వాయి, ప్రభాతవార్త :**
కోట్లాది మంది భక్తులకు కొంగు బంగారమైన మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతరకు వేళ అయ్యింది. ఫిబ్రవరి 1,2,3,4 తేదీలలో జాతర ఉన్నప్పటికి పనులు మాత్రం జాడ లేవని ఆరోపణలు వస్తున్నాయి. మినీ జాతరపై ఐటిడిఏ పీవో అంకిత్ ఇప్పటికీ రెండు దఫాలుగా మేడారంలో ఆయా శాఖ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. జాతర పనులు జనవరి 15 నుండి ప్రారంభించాలని కరాకండీగా చెప్పారు. అయినప్పటికి ఆయా శాఖల అధికారుల్లో ఎలాంటి చలనం లేకుండా పోయింది. విద్యుత్ శాఖ అధికారులు మాత్రం నాలుగు కష్టర్ టీములుగా పనిచేస్తున్నారు. 10 అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌లను అమరుస్తామని అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలో జాతర ఏరియాలలో పనులను ముమ్మరం చేశారు. మిగతా శాఖ అధికారులు మాత్రం కనపడడం లేదంటున్నారు. సమ్మక్క సారలమ్మ మినీ జాతర పండుగ ఇంకా 16 రోజులే మిగిలి ఉంది. భక్తుల రద్దీ పెరిగినందున గద్దెల చుట్టే కాకుండా, జంపన్నవాగు, జాతర పరిసరాలలో భక్తులు విడిది చేస్తున్నారు. ముఖ్యంగా త్రాగునీరు లేకపోవడంతో దాహంతో అలమటిస్తున్నారు. బయట షాపుల నుండి ప్లాస్టిక్ టిన్నులలో త్రాగునీటిని తెచ్చుకుని దాహం తీర్చుకుంటున్నారు. పారిశుద్ధ్య పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందంగా ఉన్నాయి. జాతర పనులు చేపట్టేందుకు ప్రభుత్వం కలెక్టర్ ప్రత్యేక నిధుల నుండి రూ.2.82 కోట్లను విడుదల చేసింది. ఈ నిధులతో జనవరి 15 లోపుగానే పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించినట్లు ఐటిడిఏ పీవో వెల్లడించారు. అయినప్పటికి ఏడు శాఖల అధికారులు మాత్రం పనులు చేపట్టేందుకు మేడారం వైపు కన్నెత్తి చూడడం లేదు. జాతర రేపో మాపో అనగా కంటి తుడుపుగా పనులు చేయడం .. వదిలివేయడం ఆనవాయితీగా వస్తుందంటున్నారు. లక్షలాది రూపాయలతో చేపట్టిన పనులను తూ .. తూ .. మంత్రంగా చేసి వదిలివేస్తున్నారు. జాతరలో చేపట్టే పనులు నాణ్యత లేకుండా చేయడంతో మరుసటి రోజే పాడైపోతున్నాయి. అంతేకాకుండా అధికారులు పర్సంటేజీలు, కాంట్రాక్టర్‌లు కాసులు కురిపిస్తున్నాయి.

## పాడి పంటలను పెంపొందించడానికి ప్రభుత్వం కృషి
### ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

**నర్సంపేట, జనవరి 14, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రంలో పాడి పంటలను పవుసంపదను పెంపొందించడానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం శాంతి సేనా రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పశువుల అందాల పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో పాడిపశువులను పశుసంపదను పెంపొందించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. గోదావరి నది జలాలను పాఖాల, రంగాయ, చెరువు, మాదన్నపేట చెరువులో నిపండం జరిగింది. దీంతో నియోజకవర్గంలో పంటదిగుబడి పెరిగిందన్నారు. రైతు సంఘాలతో ఎఫ్‌పీవోలను ఏర్పాటు చేసి విత్తన ఉత్పత్తి యంత్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. పంట కొనుగోళ్లు, చేపట్టడం, ధాన్యం నిల్వల కోసం లక్ష టన్నుల గోదాంలను నిర్మించడం జరిగిది. రైతుల కోసం సబ్సిడీ కరెంటు మోటర్లు, ట్రాక్టర్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, మాజీ ఎంపిపి, మాజీ చైర్మన్ ఎంపిపిలు, ఏసీపీ సర్పంచ్‌లు సంఘ బాద్యులు తదితరులు పాల్గొన్నారు.



## చదువుతోనే సమాజ అభివృద్ధి



**పాలకుర్తి, జనవరి14 ప్రభాతవార్త :**
చదువుతోనే సమాజ అభివృద్ధితోపాటు ప్రజల్లోచైతన్యం కలుగుతుందని ప్రొఫెసర్ ఖాసీం అన్నారు. శనివారం మండలంలోని పెద్దతండా కె లో విద్యసామాజిక అవగాహన సదస్సు కార్యక్రమానికి ప్రొఫెసర్ ఖాసీం స్టేషన్‌ఘన్‌పూర్ తహసీల్దార్ పూల్‌సింగ్ సీఐ కాశీరాంనాయక్, పాలకుర్తి ఎస్ఐ శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖాసీం మాట్లాడుతూ విద్యతోనే అన్ని కులాల్లో చైతన్యం వస్తుందని ఆయన అన్నారు. ప్రత్యేక ఆచార సంస్కృతి సాంప్రదాయాలు ఉన్న కులాలకే ప్రత్యేక గుర్తింపు వస్తుందని ఆయన అన్నారు. అన్నికులాలు చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని చదువుతోనే దేశంలో ఎందరో గొప్ప గొప్ప వ్యక్తులుగా ఎదిగారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జ్యోతిరావుపూలే సావిత్రిబాయి పూలే ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని అన్నారు. ప్రభుత్వం పథకాల పేరుతో ప్రజలను బానిసలుగా చేస్తుందని ఆయన అన్నారు. చరిత్ర పురుషుడు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. తండాలో రెండునెలల క్రితం స్వర్ణ మురళి దంపతులు క్షణికావేశంతో ఆత్మహత్య చేసుకోవడంతో వారి ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారని, ఈసంఘటన తనను ఎంతగానో కలచివేసిందన్నారు. తండావాసులు ఉద్యోగులతో కలిసి యువజన సంఘం బాధ్యులు రూ.1.70లక్షలు సేకరించి ఇల్లలకు ఇవ్వడం గర్వించదగిన విషయమని అన్నారు. అనంతరం చెక్కును కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ లావుడ్యా శాంతి ఎంపీటీసీ లలిత బంజార సంఘం నాయకులు నరేందర్ పవార్, రాజారాం నాయక్, కిషన్‌నాయక్, రాజునాయక్, డాక్టర్ రవిరాథోడ్, సుధాకర్, దేవానాయక్, ఎల్.శ్రీనివాస్ నాయక్, యాకూబ్‌నాయక్, మల్లునాయక్, మురహరి, దేవేందర్, తిరుపతి భాస్కర్ పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడలకు రాష్ట ప్రభుత్వం పెద్దపీట
### ఎమ్మెల్సీ కడియం శ్రీహరి





**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి14 ప్రభాతవార్త :**
ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తెలిపారు. శనివారం మండలంలోని చాగల్లు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో కడియం ఫౌండేషన్ సహకారంతో స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 15వ రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాపోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలనే తలంపుతో సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని క్రీడాకారులను క్రీడల ద్వారా ప్రోత్సమిస్తున్నారని తెలిపారు. సీఎంను ఆదర్శగా తీసుకుని కడియం ఫౌండేషన్ సహకారంతో ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లా మెగా క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే కబడ్డీ క్రీడాపోటీలకు ఫౌండేషన్ ద్వారా సహకారం అందించడం జరిగిందన్నారు. గ్రామీణ క్రీడాకారులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం ఈ క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కబడ్డీ క్రీడలు నిర్వహించడానికి స్వాగత్ యూత్‌సభ్యులు, జిల్లా అసోసియేషన్ సభ్యులు, స్వాగత యూత్ సభ్యులు అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. ఇదే విధంగా కబడ్డీ క్రీడలను ముందుకు తీసుకపోవాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి లక్షరూపాయల నగదుతోపాటు షీల్డ్‌ను తిమ్మంపేట, రెండవ బహుమతి 50వేల నగదుతోపాటు షీల్డ్‌ను జ్యోతిక్లబ్ కైవసం చేసుకున్నారు. మూడవ బహుమతి 30వేలు సంకల్ప్‌క్లబ్, నాల్గవ బహుమతి రూ.20వేలు నవశక్తిక్లబ్, ఐదవ బహుమతి 15వేలు జెఎన్ఎస్‌హన్మకొండ, ఆరవ బహుమతి 10వేలు నాగారం, ఏడవ బహుమతి ధర్మసాగర్ జట్టు బహుమతులు గెల్చుకున్నారు. బెస్ట్ రైడర్‌గా సాయినాథ్, బెస్ట్ డిఫెండర్‌గా రమేష్‌బహుమతులు గెల్చుకున్నారు. కార్యక్రమంలో ఎడవెల్లి కృష్ణారెడ్డి, బెలిదె వెంకన్న, మారజోడు రాంబాబు, ఎడ్ల వెంకటస్వామి, రజాక్‌యాదవ్, తీగల కరుణాకర్‌రావు, అన్నం బ్రహ్మారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, పోగుల సారంగపాణి,తోటకూరి గట్టయ్య, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, బూర్ల శంకర్, దోమల ప్రభాకర్, కోతిరాములు, ఎలమకంటి నాగరాజు, హఫీజ్, జీడిప్రసాద్, చింతకింది సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పనికర క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన రేవూరి

**నెక్కొండ, జనవరి, 14, ప్రభాతవార్త**
నెక్కొండ మండలం పనికర గ్రామంలో యువకుల ఆద్వర్యంలో కీర్తిశేషులు బండారు నితీష్‌కుమార్, జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న పరికర క్రికెట్ టోర్నమెంట్ 2023 నర్సంపేట మాజీ శాసన సభ్యులు బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం టోర్నమెంట్ నిర్వాహకులకు క్రికెట్ కిట్‌ని అందించి ప్రోత్సహించారు. అనంతరం టోర్నమెంట్‌కు సహకరించిన దాతలను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రేవూరి మాట్లాడుతూ క్రీడలతో చక్కలి ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసంతో ఉంటారని. ప్రతి ఒక్కరు ఏదో ఒక ఆటలో ప్రావీణ్యతను కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నిత్యం పని ఒత్తిడిలో ప్రస్తుతం ప్రజలు ఉంటున్నారన్నారని వారికి మానసిక ప్రశాంతతో పాటు ఉత్సాహంగా ఉండేందుకు ఆటలు ఉపయోగపడుతాయన్నారు.

